మహా సిటీ

# నమస్తే NRI .నెట్

The Global Digital Telugu News Paper for NRI's

నవంబరు, 2025 సంపుటి 15 , సంచిక 6

www.namastenri.net

North America - Singapore - Dubai - UAE - UK - Malaysia - Australia.. etc





# EVERYDAY LIVING MADE EASY

ASBL LOFT

LUXURY 3BHKS AT ₹1.84 Cr

A NEIGHBOURHOOD EFFORTLESSLY CONNECTED WITH REST OF THE CITY

## Nearby Landmarks

- LARGEST GOOGLE OFFICE
- LARGEST AMAZON OFFICE
- CONTINENTAL HOSPITAL
- WIPRO CIRCLE
- KEYSTONE INTERNATIONAL SCHOOL
- MYSCAPE JUNCTION




20+ IT Parks

8+ International Schools

11+ Entertainment Zones

5 mins from — ORR, ISB Road & Wipro Circle
10 mins from — Hitec City
15 mins from — Raidurg Metro Station
30 mins from — Airport

080 471 09111

https://asbl.in/loft

TS RERA: P02400006761

మహా సిటీ

# నమస్తే NRI .నెట్

The Global Digital Telugu News Paper for NRI's


నవంబరు, 2025 సంపుటి 15 , సంచిక 6

www.namastenri.net

North America - Singapore - Dubai - UAE - UK - Malaysia - Australia.. etc




మహిళల క్రికెట్ ప్రపంచ కప్ 2025 విజేత భారత్ 4వ పేజీలో...



సర్దార్ వల్లభాయ్ పటేల్ 150వ జయంతి ... 4వ పేజీలో...




చంద్రబాబు గల్ఫ్ పర్యటన విజయవంతం 6వ పేజీలో...



ఆస్ట్రేలియా పర్యటనపై లోకేష్ సంతృప్తి 7వ పేజీలో...




రామ్ పోతినేని హీరోగా 'ఆంధ్ర కింగ్ తాలూకా' 18వ పేజీలో...



న్యూజెర్సీలో "చిత్ర గాన లహరి" ఘన విజయం - తానా, కళావేదిక, గుడ్ వైబ్స్ ఆధ్వర్యంలో సంగీత మధురిమ 13వ పేజీలో...

# సర్దార్ వల్లభాయ్ పటేల్ 150వ జయంతి సందర్భంగా ఘనంగా జాతీయ ఏక్తా దివస్ వేడుకలు



సర్దార్ వల్లభభాయ్ పటేల్ 150వ జయంతి సందర్భంగా గుజరాత్‌లోని ఏక్తానగర్ తో పాటు దేశమంతా ఏకతా దివస్ వేడుకలు ఘనంగా నిర్వహించబడ్డాయి. స్వాతంత్ర్య భారత తొలి ఉప-ప్రధాని సర్దార్ వల్లభాయ్ పటేల్‌ను ఇండియన్ బిస్మార్‌గా అంటూ ఉంటారు. బ్రిటిష్ పాలన అంతమై స్వాతంత్ర్యం వచ్చే నాటికి వేరు వేరుగా ఉన్న దేశంలోని స్వదేశీ సంస్థానాలను భారత యూనియన్‌లో విలీనం చేయించడంలో పటేల్ కీలకంగా వ్యవహరించారు. ఉక్కు మనిషి పటేల్ జయంతిని భారత ఐక్యతా దినోత్సవంగా జరుపుకుం టున్నాయి. ఆయన జయంతి సందర్భంగా గుజరాత్‌లోని కేవడియాలో గల ఐక్యతా విగ్రహం వద్ద ప్రధాన మంత్రి నరేంద్రమోదీ అక్టోబరు 31న నివాళులర్పించారు.

స్వాతంత్ర్య భారత తొలి ఉప-ప్రధాని, మొట్టమొదటి హెూం మంత్రి సర్దార్ వల్లభాయ్ పటేల్ ఏకతా దివస్‌ను పురస్కరించుకుని.. పటేల్ భారీ విగ్రహాన్ని మోదీ సందర్శించి అంజలి ఘటించారు. అనంతరం అక్కడ ఏర్పాటుచేసిన కార్యక్రమంలో మోదీ పాల్గొని ప్రసంగించారు. ఈసందర్భంగా స్థానికులతో కలిసి ప్రధాని ఐక్యతా ప్రమాణం చేశారు.

అనంతరం రాష్ట్రీయ ఏక్తాదివస్ పరేడ్ మోదీ ప్రారంభించారు. సైనిక బలగాల విన్యాసాలు, కళాకారుల సాంస్కృతిక ప్రదర్శనలు విశేషంగా ఆకట్టుకున్నాయి. 9 రాష్ట్రాలు, ఒక కేంద్ర పాలిత ప్రాంతానికి చెందిన పోలీసులు, నాలుగు కేంద్ర సాయుధ బలగాలు, ఎన్‌సీసీ బృందం సంయుక్తంగా మార్చ్ చేశారు. సీఆర్పీఎఫ్ మహిళా, పురుష సిబ్బంది బైక్‌లతో చేసిన విన్యాసాలు దీనికి ప్రత్యేక ఆకర్షణగా నిలిచాయి. ఈ విన్యాసాలను ప్రత్యక్షంగా వీక్షించిన ప్రధాని.. సాయుధ దళాలకు సెల్యూట్ చేశారు. అంతకుముందు పటేల్ విగ్రహంపై భారత వాయుసేనకు చెందిన సూర్యకిరణ్ ఏరోబాటిక్ బృందం పూలవర్షం కురిపించింది.ఏకతా దివస్‌ను పురస్కరించుకుని అన్ని రాష్ట్రాల్లో సర్దార్ వల్లభాయ్ పటేల్ జయంతిని ఘనంగా నిర్వహించారు.

# మహిళల క్రికెట్ ప్రపంచ కప్ 2025 విజేత భారత్





- మహిళల ప్రపంచ కప్ కైవసం చేసుకున్న భారత్
- ఫైనల్లో సౌతాఫ్రికాపై టీమిండియా జయభేరీ
- తొలిసారి ప్రపంచ కప్ గెలిచిన భారత మహిళల జట్టు
- 52 పరుగుల తేడాతో భారత్ ఘన విజయం
- 5 వికెట్లు తీసి దక్షిణాఫ్రికా పతనాన్ని శాసించిన దీప్తి

ఐసీసీ మహిళల ప్రపంచకప్ ఫైనల్‌లో భారత జట్టు చరిత్ర సృష్టించింది.ఏదైనా మనస్ఫూర్తిగా కోరుకుంటే, ఆ కల నిజమవుతుందంటారు. మనసు, కృషి, పట్టుదలతో ప్రయత్నిస్తే విశ్వం కూడా కలసి పనిచేస్తుందంటారు. ఆ నమ్మకాన్ని నిజం చేసింది భారత మహిళా క్రికెట్ జట్టు. ఎన్నాళ్లుగానో ఎదురుచూస్తున్న ఆ కల.. ఇప్పుడు సాకారం అయింది.

శఫాలీ వర్మ అద్భుత ఆల్‌రౌండ్ ప్రదర్శనతో భారత్‌కు తొలి వరల్డ్‌కప్ టైటిల్ అందించింది. నాకౌట్ దశకు ముందు జట్టులోకి చివరివేళ చేర్చబడిన శఫాలీ, ఫైనల్‌లో 87 పరుగులు (తన కెరీర్‌లో అత్యధికం) సాధించి, తర్వాత కీలక వికెట్లు తీసి మ్యాచ్‌ను భారత్ వైపు తిప్పింది. ఆమెతో పాటు దీప్తి శర్మ కూడా అద్భుత ఆల్‌రౌండ్ ప్రదర్శన కనబర్చింది. ఫలితంగా భారత్ దీర్ఘకాలంగా ఎదురుచూస్తున్న తొలి ప్రపంచకప్ ట్రోఫీని గెలుచుకుంది. లారా వోల్వార్డ్ శతకంతో పోరాడిన దక్షిణాఫ్రికా మరోసారి (మూడోసారి వరుసగా) రన్నరప్‌గా ముగిసింది.

భారత్ తొలి బ్యాటింగ్‌లో 298/7 పరుగులు చేసింది.. శతకం లేకుండా జట్టు సాధించిన మూడవ అతిపెద్ద స్కోరు ఇది. ఓపెనర్లు శఫాలీ వర్మ, స్మృతి మంధాన శతక భాగస్వామ్యంతో దూకుడుగా ఆరంభించారు. వర్షం కారణంగా ఆలస్యమైన మ్యాచ్‌లో తొలి ఓవర్లలో బంతి స్వింగ్ అవుతుందని భావించినా, శఫాలీ దూకుడుగా ఆడింది. సౌతాఫ్రికా బౌలర్లు బౌలింగ్



మార్పులతో రన్‌రేట్‌ను కట్టడి చేశారు. మంధాన ఔటవడంతో భారత్ వేగం తగ్గింది కానీ శఫాలీ సగం శతకాన్ని అందుకుంది. జెమిమా రోడ్రిగ్స్ కూడా బాగానే ఆడింది. అయితే ఇద్దరూ అవుట్ కావడంతో భారత్ కొంత వెనుకబడింది. హర్మన్‌ప్రీత్, దీప్తి శర్మ ఇన్నింగ్స్‌ను స్థిరపరచారు. చివర్లో రిచా ఘోష్ దూకుడుగా ఆడి స్కోరును 298 పరుగులకు చేర్చింది.

లక్ష్యం ఛేదించేందుకు దిగిన దక్షిణాఫ్రికా ప్రారంభంలోనే తడబడింది. తజ్మిన్ బ్రిట్స్ రనౌట్ అవ్వగా, వోల్వార్డ్ అద్భుతంగా ఆడి మరో సగం శతకం సాధించింది. కానీ హర్మన్‌ప్రీత్ కౌర్ వ్యూహాత్మకంగా శఫాలీకి బౌలింగ్ అప్పగించగా, ఆమె తన రెండో బంతికే లూస్ వికెట్ తీసింది. వెంటనే కాప్ కూడా అవుట్ కావడంతో మ్యాచ్ భారత్ వైపుకు మళ్లింది. తర్వాత దీప్తి శర్మ అద్భుత బౌలింగ్ ప్రదర్శన కనబర్చింది. వరుస వికెట్లు తీసి దక్షిణాఫ్రికా మధ్యవరుసను ధ్వంసం చేసింది. వోల్వార్డ్ శతకం చేసినా, దీప్తి ఆమెను అవుట్ చేయడంతో ఆ జట్టు ఆశలు ఆవిరయ్యాయి. చివరికి 45.3 ఓవర్లలో దక్షిణాఫ్రికా 246 పరుగులకే ఆలౌట్ అయింది. దీంతో భారత్ 52 పరుగుల తేడాతో విజయ పతాకం ఎగురవేసింది. దీప్తి ఐదు వికెట్లు, శఫాలీ రెండు వికెట్లు దక్కించుకున్నారు.


Skyline
CANDEUR
Build with Honesty
THE
ONE
ABOVE
South India's
Tallest Residential
Towers
59
FLOORS
4 BHK
SKY VILLAS
FROM
6,520-11,999
SQ. FT.
Financial
District
8.47 CR*
Onwards
TS RERA No.: P02400005946
Contact: +91 80966 99699

మహా సిటీ

RNI APTEL/2010/34498

Voume:15 November : 2025 Issue:6

Chief Editor, Printer, Publisher
**Kalidevi Subba Rayudu**
mahacityeditor@gmail.com

Associate Editor
**Kalidevi Madhavi**

Manager Advertising
**K Pavan Kumar**
**M Venkat Rao**

Production
**Gokul Grapixs**
gokulgrapixs@gmail.com

**MAHA CITY**
D.No.22. Flat 101,
Madhuranagar, Ameerpet
Hyderabad-38

Printer
**Karshak Art Printers**
Vidya Nagar, Hyderabad-44

# చంద్రబాబు గల్ఫ్ పర్యటన విజయవంతం



యూఏఈలో ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు మూడు రోజుల పర్యటన విజయవంతంగా ముగిసింది. యుఎఇ ప్రభుత్వ ప్రతినిధులు, ఇటు వాణిజ్య సంస్థ అధిపతులతో వరుస సమావేశాల్లో భేటీ అయ్యారు. యూఏఈ-ఏపీ మధ్య సరికొత్త వాణిజ్య బంధానికి తెరతీశారు. రాష్ట్రంలో పెట్టుబడులకు గల అవకాశాలను పరిశీలించాలని ప్రముఖులను, పారిశ్రామిక వేత్తలను ఆహ్వానించారు. పర్యటన చివరిరోజు దుబాయ్‌లో ముఖ్యమంత్రి పలువురు యూఏఈ మంత్రులను, అక్కడ వాణిజ్య సంస్థల ప్రతినిధులతోనూ సమావేశమయ్యారు. ముందుగా యూఏఈ ఆర్థిక వ్యవహారాలు, పర్యాటక మంత్రి అబ్దుల్లా బిన్ తౌక్ అల్ మర్రీతో భేటీ అయ్యారు. యూఏఈ ఆంధ్రప్రదేశ్‌ల మధ్య వాణిజ్య బంధాన్ని పెంపొందించే అంశంపైనా, లాజిస్టిక్స్, రవాణా, మౌలిక సదుపాయాల రంగాల్లో పెట్టుబడుల గురించి ఇరువురు నేతలు చర్చించారు. భారత్-యూఏఈ దేశాలు నాలెడ్జ్ ఎకానమీపై ప్రస్తుతం దృష్టి పెట్టినట్టుగానే, ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ ద్వారా పాలన, పౌరసేవలను మరింత మెరుగ్గా అందించే అంశంపై ఏపీకి సహకారం అందించాలని ముఖ్యమంత్రి కోరారు. సాంకేతికంగా పౌరసేవలు, పాలనా అంశాల్లోని అత్యుత్తమ విధానాలను ఆర్టీజీఎస్ ద్వారా ఇచ్చిపుచ్చుకునే అంశంపై ఇరువురు అవగాహనకు వచ్చారు. ఆర్టిఫీషియల్ ఇంటెలిజెన్స్‌లో కొత్త ఆవిష్కరణలు, స్టార్టప్‌లను ప్రోత్సహించేలా రతన్ టాటా ఇన్నోవేషన్ హబ్- దుబాయ్ సిలికాన్ ఒయాసియా మధ్య కొత్త భాగస్వామ్యాలను ఏర్పాటు చేసే అంశంపై రెండు ప్రభుత్వాలు ఒక అంగీకారానికి వచ్చాయి. ముఖ్యంగా ఆహార భద్రతకు సంబంధించి ఏపీతో కలిసి పనిచేసేందుకు యూఏఈ ఆర్థిక వ్యవహారాల మంత్రి ఆసక్తి కనబరిచారు. యుఏఈ విదేశీ వాణిజ్య మంత్రి థానీ బిన్ అహ్మద్ జియౌదితోనూ ముఖ్యమంత్రి చంద్రబాబు తన బృందంతో సమావేశమయ్యారు. ఫుడ్ ప్రాసెసింగ్, పునరుత్పాదక విద్యుత్ ఉత్పత్తి, పెట్రో కెమికల్స్, రియల్ ఎస్టేట్‌వంటి రంగాల్లో భాగస్వామ్యంతో పాటు... ముఖ్యంగా అమరావతిలో పెట్టుబడులు పెట్టే అంశంపై థానీ ఆసక్తి చూపించారు.

మరోవైపు ట్రైస్టార్ గ్రూప్ సీఈఓ యూజిన్ మేయిన్‌తో సమావేశమైన ముఖ్యమంత్రి లాజిస్టిక్స్, ఇంధన రవాణా, సప్లై చైన్ మేనేజ్‌మెంట్, గ్రీన్ ఫ్యూయెల్స్ రంగాల్లో ఆంధ్రప్రదేశ్‌లో పెట్టుబడులకున్న అవకాశాలను వివరించారు. ఏపీ సుదీర్ఘ తీర ప్రాంతం కలిగి ఉందని... పోర్టులు, ఇండస్ట్రియల్ కారిడార్లు, లాజిస్టిక్స్ హబ్‌ల అభివృద్ధికి ఆస్కారం ఉందని తెలిపారు. ఆస్టర్ గ్రూప్ స్థాపకుడు డాక్టర్ అజాద్ మూపెన్‌తోనూ ముఖ్యమంత్రి భేటీ అయ్యారు. ఏపీలో ఆస్టర్ గ్రూప్ పెట్టుబడులు పెట్టి అంతర్జాతీయ స్థాయి మెడికల్ సదుపాయాలు స్థాపించాలని ఆహ్వానించారు.







# ఆస్ట్రేలియా పర్యటనపై లోకేష్ సంతృప్తి

ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర విద్య, ఐటీ, ఎలక్ట్రానిక్స్ శాఖల మంత్రి లోకేశ్ ఇటీవల తాను ఆస్ట్రేలియాలో జరిపిన పర్యటన విజయవంతమైందని చెప్పారు. ఆయన తన పర్యటన వివరాలను పంచుకుంటూ 'ఎక్స్' వేదికగా పోస్టు పెట్టారు. వారం రోజులపాటు ఆస్ట్రేలియాలోని నాలుగు ప్రధాన నగరాల్లో పర్యటించాను. పారిశ్రామికవేత్తలతో భేటీలు ఆశాజనకంగా జరిగాయని చెప్పారు. స్పోర్ట్స్ కాంప్లెక్స్‌లను పరిశీలించాను. క్రీడలను శక్తిమంతమైన రంగంగా అభివృద్ధి చేసేందుకు రాష్ట్రంలో అవకాశాలు చాలా ఉన్నాయని గుర్తించాను. భారత దేశం 2.4 ట్రిలియన్ డాలర్ల ఆర్థిక వ్యవస్థవైపు దూసుకుపోతున్న ఈ సమయంలో పరిశోధనలు, నైపుణ్యాభివృద్ధి, ఉద్యోగ శక్తి బలోపేతం వంటి వాటిపై ఆలోచనలు పంచుకున్నాం' అని వివరించారు. చంద్రబాబు పాలనానుభవం.. పాలనాదక్షతలను లోకేష్ తన పర్యటనలో బాగా మార్కెటింగ్ చేశారు. తన ఆస్ట్రేలియా పర్యటన కొత్త భాగస్వామ్యాలపై నమ్మకం కలిగించిందని మంత్రి లోకేశ్ చెప్పారు. ఆస్ట్రేలియాలోని ప్రముఖ యూనివర్సిటీల వీసీలు, ప్రొఫెసర్లతో చర్చలు జరిపారు. విద్యతోపాటు క్రీడల రంగంలోనూ సహకారం అర్థించారు. రాష్ట్రంలో క్రికెట్ అకాడమీలు, ఉమ్మడి శిక్షణ శిబిరాలు, ఫ్రెండ్లీ మ్యాచ్‌ల నిర్వహణపై దృష్టి సారించాలని కోరినట్లు మంత్రి లోకేష్ తెలిపారు.

ఆస్ట్రేలియాలో తన పర్యటనలో భాగంగా తెలుగు డయాస్పోరా సమావేశంలో ఆయన ప్రసంగించారు. అందరం కలిసికట్టుగా రాష్ట్రాన్ని పునర్ నిర్మించుకుందాం. మళ్లీ తెలుగువారు గర్వంగా తలెత్తుకునే పరిస్థితి రావాలి. ఆంధ్ర రాష్ట్రం కోసం ఎన్ఆర్ఐలు బ్రాండ్ అంబాసిడర్లుగా మారాలని ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర విద్య, ఐటీ శాఖల మంత్రి నారా లోకేష్ పేర్కొన్నారు. సిడ్నీ క్రికెట్ గ్రౌండ్ ప్రాంగణంలోని బ్రూవర్స్ పెవిలియన్ నోబుల్ డైనింగ్ రూమ్ లో ఏపీ ఎన్ఆర్ టి ఈ ప్రపంచంలో తెలుగు వాళ్ళు లేని దేశం ఏదీ లేదు.




అమెరికా నుంచి ఆస్ట్రేలియా వరకు మనదే డామినేషన్. నేను ఎయిర్ పోర్ట్ దగ్గర నుంచి చూస్తున్నాను. ఆస్ట్రేలియా ప్రభుత్వం కూడా ఒక ఆఫీసర్‌ను ఇవ్వడం జరిగింది. గత 16 నెలలుగా మీరు చూస్తే.. ఏ రాష్ట్రానికి రాని విధంగా రూ.10 లక్షల కోట్ల పెట్టుబడులు ఒక్క ఏపీకి వచ్చాయి. ఒకే రాష్ట్రం, ఒకే రాజధాని, అభివృద్ధి వికేంద్రీకరణ కూటమి ప్రభుత్వ నినాదం. అనంతపూర్ ను ఒక ఆటోమోటివ్ హబ్ గా, ఉత్తర అనంతపూర్, కర్నూలును రెన్యూవబుల్ ఎనర్జీ హబ్ గా తీర్చిదిద్దుతున్నాం. లైమ్ స్టోన్ ఉన్న దగ్గర సిమెంట్ పరిశ్రమలను ప్రోత్సహిస్తున్నాం. చిత్తూరు, కడపను ఎలక్ట్రానిక్స్ మ్యానుఫాక్చరింగ్ హబ్ గా మారుస్తాం. నెల్లూరుకు రిఫైనరీని కూడా తీసుకురాబోతున్నాం. ప్రకాశం జిల్లాను సీబీజీ హబ్ గా, కృష్ణా, గుంటూరు జిల్లాలను క్యాంటమ్ కంప్యూటింగ్ వ్యాలీగా, ఉభయ గోదావరి జిల్లాలను ఢిఫెన్స్ హబ్ గా తీర్చిదిద్దేందుకు కష్టపడుతున్నాం. కర్నూలుకు డ్రోన్ సిటీని ఇప్పటికే ప్రకటించాం. పనులు కూడా మొదలుపెడుతున్నాం. ఉత్తరాంధ్రను మెడికల్ డివైజ్ మ్యానుఫాక్చరింగ్, ఫార్మా హబ్ తో పాటు స్టీల్ సిటీగా, ఇప్పుడు ఏకంగా డేటా సిటీగా తీర్చిదిద్దుతోంది మీ ప్రజా ప్రభుత్వం అని చెప్పారు. ఏపీఎన్ఆర్టీలో ఎన్నారైలకు మద్దతుగా ప్రత్యేక విభాగాన్ని ఏర్పాటుచేస్తాం. ఈ కార్యక్రమంలో సిడ్నీలో భారత కాన్సులేట్ జనరల్ డాక్టర్ ఎస్.జానకీ రామన్, ఏపీ ఎన్ఆర్ టీఎస్ ప్రెసిడెంట్ డాక్టర్ వేమూరి రవికుమార్ తో పాటు వెంకటేష్ ఎనికేపాటి, కిషోర్ బలుసు, విజయ్ చెన్నుపాటి, నవీన్ కుమార్ నెలవల్లి, విశ్వనాథ్ దాసరి తదితరులు పాల్గొన్నారు.

ఆస్ట్రేలియా పర్యటనలో భాగంగా సిడ్నీలో పలువురు ప్రముఖులతో సమావేశమయ్యారు. ఆస్ట్రేలియా






– ఇండియా సీఈవో ఫోరం డైరెక్టర్ జోడి మెక్ కేతో లోకేష్ సమావేశమైనప్పుడు పలు విషయాలను చర్చించారు. కీలకమైన పెట్టుబడులకు గమ్యస్థానంగా ఉన్న ఆంధ్రప్రదేశ్ ను ఆస్ట్రేలియా–ఇండియా సీఈవో ఫోరం స్టేట్ ఎంగేజ్ మెంట్ ఎజెండాలో చేర్చాలని కోరారు. ఈ సందర్భంగా మెక్ కే మాట్లాడుతూ ఆస్ట్రేలియా– భారత్ నడుమ ఆర్థిక, వ్యూహాత్మక సంబంధాలను బలోపేతం చేయడానికి 2012లో ఇరుదేశాల ప్రధానమంత్రుల నేతృత్వంలో ఫోరంను ప్రారంభించినట్లు చెప్పారు. ఇరుదేశాలకు చెందిన అగ్రశ్రేణి పారిశ్రామికవేత్తలు ఇందులో భాగస్వాములుగా ఉన్నట్లు తెలిపారు.

గ్రేటర్ సిడ్నీలో కీలక నగరం పారమట్టా లార్డ్ మేయర్ మార్టిన్ జైటర్ తో రాష్ట్ర విద్య, ఐటీ, ఎలక్ట్రానిక్స్ శాఖల మంత్రి నారా లోకేష్ మర్యాదపూర్వకంగా భేటీ అయ్యారు. పారమట్టాలో స్థానిక వ్యాపారాలను పెంచడం, పెట్టుబడులను ఆకర్షించి గ్లోబల్ సిటీగా మార్చడంలో జైటర్ కృషిని మంత్రి లోకేష్ ప్రశంసించారు. ప్రజారవాణా, గ్రీన్ స్పేసెస్ ను అభివృద్ధి చేయడంలో చొరవ చూపిన జైటర్, పారమట్టా స్క్వేర్ అభివృద్ధిలో కీలకపాత్ర పోషించారు. గత 20 సంవత్సరాలుగా లోకల్ గవర్నెన్స్, కమ్యూనిటీ డెవలప్ మెంట్ కార్యక్రమాల్లో చురుగ్గా పాల్గొంటున్నారు. గ్రిఫిత్ వర్సిటీ ప్రత్యేకతల గురించి మార్నీ వాట్సన్ వివరాలు తెలియజేస్తూ 1975లో స్థాపితమైన తమ విశ్వవిద్యాలయం ప్రపంచంలోని అగ్రశ్రేణి పబ్లిక్ యూనివర్సిటీల్లో ఒకటిగా ఉందని చెప్పారు. క్వీన్స్ ల్యాండ్ లో యూనివర్సిటీకి గల ఐదు క్యాంపస్ లలో 50వేల మందికి పైగా విద్యార్థులు విద్యనభ్యసిస్తున్నారని చెప్పారు. సామాజిక న్యాయం, స్థిరత్వం, ఆవిష్కరణ రంగాల్లో పేరుగాంచిన తమ విశ్వవిద్యాలయం 2027లో బ్రిస్బేన్ సీబీడీలో కొత్త క్యాంపస్ ప్రారంభించబోతోందని తెలిపారు. ఈ సందర్భంగా మంత్రి నారా లోకేష్ మాట్లాడుతూ పబ్లిక్ పాలసీ, సస్టైనబిలిటీ, ఇన్నోవేషన్ రంగాల్లో సంయుక్త కార్యక్రమాల కోసం ఆంధ్రప్రదేశ్ గిఫిత్ విశ్వవిద్యాలయం భాగస్వామ్యం ఏర్పాటుకు చొరవ చూపాలని కోరారు.

బ్రిస్బేన్ లోని భారత రాయబార కార్యాలయంలో నిర్వహించిన బిజినెస్ రౌండ్ టేబుల్ సమావేశానికి రాష్ట్ర విద్య, ఐటీ, ఎలక్ట్రానిక్స్ శాఖల మంత్రి నారా లోకేష్ హాజరయ్యారు. ఈ సమావేశంలో భారత కాన్సులేట్ జనరల్ (బ్రిస్బేన్) నీతూ ఎం.భాగోటియా ఆస్ట్రేలియా–ఇండియా బిజినెస్ కౌన్సిల్ ప్రతినిధులు హాజరయ్యారు. ఈ సమావేశంలో మంత్రి నారా లోకేష్ మాట్లాడుతూ

ఆస్ట్రేలియాలోని మెల్‌బోర్న్ విశ్వవిద్యాలయం (యూనివర్సిటీ ఆఫ్ మెల్‌బోర్న్)ను లోకేష్ సందర్శించారు. ఈ సందర్భంగా యూనివర్సిటీ వైస్ ఛాన్సలర్ ప్రొఫెసర్ ఎమ్మా జాన్స్టన్, డిప్యూటీ వైస్ ఛాన్సలర్ (గ్లోబల్, కల్చర్ అండ్ ఎంగేజ్ మెంట్) ప్రొఫెసర్ మైఖేల్ వెస్లీ, డీన్ ఆఫ్ ఆర్ట్స్ ప్రొఫెసర్ జెన్నీఫర్ బాలింట్, డీన్ ఆఫ్ ఎడ్యుకేషన్ ప్రొఫెసర్ మారెక్ టెసార్, డీన్ ఆఫ్ ఇంజనీరింగ్ అండ్ ఐటీ ప్రొఫెసర్ అంపలవనపిళ్లై (థాస్) నిర్మలథాస్, డీన్ ఆఫ్ సైన్స్ ప్రొఫెసర్ మోయిరా ఓ'బ్రియన్ తదితర ఎగ్జిక్యూటివ్ లు లోకేష్ కు ఘనస్వాగతం పలికారు. ఈ సందర్భంగా క్వాంటమ్ పరిశోధనలు, ఉపాధ్యాయ శిక్షణపై వర్సిటీ ఉన్నతస్థాయి బృందంతో మంత్రి లోకేష్ చర్చించారు. బ్రిటీష్ మల్టీనేషనల్ హెల్త్ కేర్ అండ్ ఇన్సూరెన్స్ సంస్థ బుపా ఆసియా పసిఫిక్ చీఫ్ ఆపరేటింగ్ ఆఫీసర్ (సీఓఓ) బిజల్ సెజ్ పాల్, దినేష్ కంతేటి (హెడ్, ఎంటర్ ప్రైజ్ ఇంటిలిజెన్స్)లతో రాష్ట్ర విద్య, ఐటీ, ఎలక్ట్రానిక్స్ శాఖల మంత్రి నారా లోకేష్ మెల్‌బోర్న్ లో భేటీ అయ్యారు.



# 'ఆటా' 19వ మహాసభల కిక్ ఆఫ్ వేడుకకు మంచి స్పందన

అమెరికా తెలుగు సంఘం ఆటా తన 19వ మహాసభలను పురస్కరించుకుని బాల్టిమోర్‌లో సన్నాహక కార్యక్రమాన్ని నిర్వహించింది. తెలుగు కమ్యూనిటీకి చెందిన 450 మందికి పైగా ప్రముఖులు, 30 మంది ట్రస్టీలు, 300 మందికి పైగా ఆటా ప్రతినిధులు పాల్గొన్నారు. ఈ సందర్భంగానే తమ భారీ సదస్సును లాంఛనంగా ప్రారంభించినట్లు ప్రకటించారు. దేశం నలుమూలల నుండి సుమారు 300 మందికి పైగా ఆటా ప్రతినిధులు ఈ కార్యక్రమానికి హాజరయ్యారు.

అమెరికా అంతటా వివిధ సేవా కార్యక్రమాలతో జాతీయ తెలుగు సంఘంగా పేరుపొందిన 'ఆటా' బాల్టిమోర్‌లో తన 19వ మహాసభలను, యువజన సదస్సును నిర్వహిస్తున్నట్లు అధికారికంగా ప్రకటించింది. 2026 జూల్కె 31 నుండి ఆగస్టు 2 వరకు మేరీల్యాండ్‌లోని బాల్టిమోర్‌లోని బాల్టిమోర్ కన్వెన్షన్ సెంటర్‌లో ఈ మహాసభలు జరగనుంది. ఆటా బోర్డు సమావేశం తాజాగా బాల్టిమోర్‌లోని రెన్కెసాన్స్ హార్బర్ ప్లేస్ హెూటల్‌లో విజయవంతంగా జరిగింది.

ఆటా మహాసభల కిక్-ఆఫ్ ఈవెంట్‌లో స్థానిక తెలుగు కమ్యూనిటీకి చెందిన 450 మందికి పైగా ప్రముఖులు హాజరయ్యారు. ఈ వేడుకలో ఉల్లాసభరితమైన సాంస్కృతిక ప్రదర్శనలు, ప్రసంగాలు జరిగాయి. కిక్-ఆఫ్ మీట్ విజయవంతంగా రికార్డు స్థాయిలో 1.4 మిలియన్ల డాలర్లను సేకరించిందని ఆటా నాయకులు ప్రకటించారు. ఇది తెలుగు అమెరికన్ల ఐక్యత, అంకితభావాన్ని నొక్కి చెబుతూ ఒక ముఖ్యమైన నిధుల సేకరణ ప్రారంభాన్ని సూచించిందని తెలియజేశారు.

ఆటా అధ్యక్షుడు జయంత చల్లా మాట్లాడుతూ, "బాల్టిమోర్, స్థానిక ఆర్గన్కెజింగ్ టీమ్‌లు అసాధారణమైన నిబద్ధతను అభిరుచిని ప్రదర్శించాయి. ఈ స్థాయి టీమ్‌వర్క్, కమ్యూనిటీ మద్దతుతో, 19వ ఆటా మహాసభ తెలుగు గుర్తింపును జరుపుకోవడంలో, యువ నాయకత్వాన్ని సాధికారికం చేయడంలో నిస్సందేహంగా కొత్త ప్రమాణాన్ని నెలకొల్పుతుంది" అని అన్నారు. బోర్డు సమావేశం, కిక్-ఆఫ్ ఈవెంట్‌ను అద్భుతమైన విజయవంతం చేసినందుకు బాల్టిమోర్ ఆర్గన్కెజింగ్ టీమ్, స్పాన్సర్‌లు, వాలంటీర్లు, కమ్యూనిటీ మద్దతుదారులకు ఆటా నాయకత్వం హృదయపూర్వక కృతజ్ఞతలు తెలియజేసింది. తెలుగు సంస్కృతి, భాష, విద్య, యువత సాధికారత, వ్యాపార నెట్‌వర్కింగ్ అమెరికాలోనూ రెండు తెలుగు రాష్ట్రాలలోనూ మానవతా సేవను ప్రోత్సహించడానికి ఆటా అంకితమైందన్న విషయాన్ని తెలియజేసింది. ఈ కార్యక్రమంలో భాగంగా ఆటా నాయకత్వం బాల్టిమోర్ కన్వెన్షన్ సెంటర్‌ను సందర్శించింది. ఇది 425,000ం చదరపు అడుగుల విస్తీర్ణంతో, అనేక సమావేశ గదులు, ఎగ్జిబిట్ హాళ్లు, స్థానిక హెూటళ్లకు ప్రత్యక్ష ప్రవేశంతో విస్తరించి ఉంది. ఈ కిక్ ఆఫ్ మీటింగ్ లోనే 19వ ఆటా మహాసభల టీంను కూడా ప్రకటించింది. 19వ ఆటా మహాసభల కన్వీనర్‌గా మేరీలాండ్‌కు చెందిన శ్రీధర్ బానాలను నియమించింది.

కో ఆర్డినేటర్‌గా వర్జీనియాకు చెందిన రవి చల్లాను నియమించింది. నేషనల్ కో ఆర్డినేటర్‌గా శరత్ వేములను, డ్కెరెక్టర్ గా సుధీర్ దమిడి, కో కన్వీనర్ గా అరవింద్ ముప్పిడి, కో కోఆర్డినేటర్ గా జీనత్ కుందూర్, కో నేషనల్ కో ఆర్డినేటర్ గా కౌశిక్ సామ, కాన్ఫరెన్స్ రీజినల్ కో ఆర్డినేటర్ తిరుమల్ మునుకుంట్ల, కో డ్కెరెక్టర్ కిరణ్ అల తదితరులను నియమించింది. అలాగే మహాసభ కోర్ టీమ్‌కు వ్యూహాత్మక పర్యవేక్షణ, సహాయం అందించడానికి అనుభవజ్ఞుల్కెన నిర్వాహకులు, వివిధ న్కెపుణ్యం కలిగిన సభ్యులతో కూడిన అడ్ హాక్ మానిటరింగ్ అండ్ సపోర్ట్ టీమ్‌ను కూడా ఏర్పాటు చేసింది. రామకృష్ణ ఆల - నాష్‌విల్లే, టెన్నెస్సీ, రఘువీర్ మారిపెద్ది- టెక్సాస్, విజయ్ కుందూరు న్యూజెర్సీ, జేపీ ముద్దిరెడ్డి - టెక్సాస్, రాజు కాకర్ల -పెన్సిల్వేనియా, మహీధర్ ముస్కుళ ఇల్లినాయిను నియమించారు








# 'మాటా' రెండవ మహా సభ 2026 కిక్ ఆఫ్ కార్యక్రమం విజయవంతం

మన అమెరికన్ తెలుగు అసోసియేషన్ (%మీూాూ%) రెండవ మహా సభ 2026 కిక్ ఆఫ్ సెలబ్రేషన్స్ ను న్యూ జెర్సీ లో నిర్వహించింది. వచ్చే ఏడాది జూన్ 19,20 తేదీలలో పెన్సిల్వేలియా రాష్ట్రంలోని గ్రేటర్ ఫిలడెల్ఫియా ఎక్స్ పో సెంటర్ లో ఈ మహా సభ నిర్వహిస్తున్నట్లు ప్రకటించారు. ఈ సందర్భంగా రాయల్ ఆల్బర్ట్ ప్యాలెస్, ఫోర్డ్స్, న్యూ జెర్సీ లో జరిగిన ఈ కిక్ ఆఫ్ కార్యక్రమంలో అమెరికాలో వున్న తెలుగు సమాజ ప్రతినిదులు, నాయకులు, ప్రముఖులు బారీ సంఖ్య లో పాల్గొన్నారు. కిక్ ఆఫ్ కార్యక్రమంలో 1.4 మిలియన్ డాలర్లు (అంటే సుమారు రూ.12 కోట్లు) విరాళాలు స్పాన్సర్స్ హామీ లు లభించాయి. ఇది మాటా పట్ల ఉన్న విశ్వాసం, నిబద్ధతకు నిదర్శనమని 'మాటా ' ప్రతినిదులు ప్రకటించారు. ఈ సందర్భంగా మాటా మహా సభ 2026 ప్రచార వీడియో ను వెబ్ సైట్ ను ఆవిష్కరించారు. మాటా నాయకత్వం 2026 మహా సభల ప్రధాన, కార్యవర్గం టీమ్ పేర్లను ప్రకటించారు. మాటా వ్యవస్థాపకులు శ్రీనివాస్ గనగోని, ప్రదీప్ సామల ఈ బృందాన్ని పరిచయం వారి నిబద్ధతను కొనియాడారు. ఈ కార్యక్రమం సేవ, సంస్కృతి, సమానత్వం అనే ' మాటా ' విలువలను ప్రతిబింబించింది. ఆట పాటలతో, డాన్స్ లతో ఈ వేడుక కన్నుల పండుగగా సాగింది. ప్రముఖ కళాకారుల ప్రదర్శనలు తెలుగు కళా సంపదను ప్రతిబింబించాయి.



మాటా అధ్యక్షుడు రమణ కృష్ణ కిరణ్ దుద్దగి కార్యక్రమానికి హాజరైన ప్రతి ఒక్కరికీ కృతజ్ఞతలు తెలిపారు. న్యూ జెర్సీ, ఫిలోడెల్ఫియా, న్యూ యార్క్, వర్జీనియా, హారిస్ బర్గ్ ప్రతినిధులతో పాటు దేశంలోని అన్ని శాఖలు తమ సహకారం అందించాయి. ఇది మాటా విస్తురుత నెట్ వర్క్ బలాన్ని తెలుగు సమాజం ఐక్యతను గుర్తు చేసింది. ఈ కార్యక్రమం రాబోయే 2026 లో జరిగే మహాసభ ఉత్తర అమెరికా తెలుగు సమాజం చరిత్రలో ఒక మైలురాయిగా నిలుస్తుందని అమెరికా లోని తెలుగు సమాజం భావిస్తుంది.

మాటా అధ్యక్షుడు రమణ కృష్ణ కిరణ్ దుద్దగి, కన్వీనర్ శ్రీధర్ గుడాల, ఎగ్జిక్యూటివ్ వైస్ ప్రెసిడెంట్ ప్రవీణ్ గూడూరు, జనరల్ సెక్రటరీ విజయ్ భాస్కర కలాల్, ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ నాగేష్ చిలక పాటి,కో కన్వీనర్ టోనీ జన్ను, కో కన్వీనర్ దాము గేదెల, కోఆర్డినేటర్ గంగాధర్ పుప్పాల, కోఆర్డినేటర్ కల్యాణి రెడ్డి బెల్లంకొండ, ఇంటర్నేషనల్ వైస్ ప్రెసిడెంట్ మహేందర్ నరాల, స్పిరిట్ఆల్ మెంబర్షిప్ డైరెక్టర్ శిరీష గుండుపునేని, ప్రోగ్రామ్ ఈవెంట్ డైరెక్టర్ స్వాతి అట్లూరి, హెల్త్ అండ్ వెల్నెస్ డైరెక్టర్ డా సరస్వతీ లక్కసాని, పబ్లిసిటీ పి ఆర్ డైరెక్టర్ ప్రశాంత్ శ్రీ పెరంబదూర్, స్పోర్ట్స్ డైరెక్టర్ సురేష్ ఖజానా, అడిషనల్ సెక్రటరీ శ్రీధర్ పెంట్యాల, ఇండియా కోఆర్డినేటర్ డా విజయ్ భాస్కర బోల్గాం తదితరులు కార్యక్రమాన్ని విజయవంతం చేశారు. కార్యక్రమంలో మాటా వ్యవస్థాపకులు సలహా మండలి సభ్యులు, కార్యవర్గ సభ్యులు, బోర్డ్ ఆఫ్ డైరెక్టర్స్, రీజినల్ వైస్ ప్రెసిడెంట్లు, వాలంటీర్స్ వివిధ సంస్థల నేతలు పాల్గొన్నారు.




## ఒంటారియో తెలుగు ఫౌండేషన్ (OTF) కెనడా దీపావళి వేడుకలు విజయవంతం

కెనడా ఒంటారియో తెలుగు ఫౌండేషన్ (ఓటీఎఫ్) ఆధ్వర్యంలో దీపావళి పండుగ సంబరాలు టొరంటోలోని ఈస్ట్‌డేల్ ఆడిటోరియంలో అంగరంగ వైభవంగా నిర్వహించారు. ఈ వేడుకల్లో సుమారు 1000కి పైగా తెలుగు కమ్యూనిటీకి చెందిన వారు బంధుమిత్ర సమేతంగా ఎంతో ఉత్సాహంగా పాల్గొన్నారు. ఈ కార్యక్రమానికి భావన పగిడేలా, అపర్ణ కందుల, రిందా శాంతపురం, విలోక్ చల్ల వ్యాఖ్యాతలుగా వ్యవహరించారు. ఒంటారియో తెలుగు ఫౌండేషన్ మహిళా సమన్వయకర్తలు ఝాన్సీ బదాపురి, దీప సూదిరెడ్డి, పద్మిని నారు, గీత రెడ్డిచెర్ల, శ్రీదేవి నీల, లావణ్య ఆలూరిల జ్యోతి ప్రజ్వలనతో దీపావళి వేడుకలు ప్రారంభం అయ్యాయి. సాంస్కృతిక కార్యక్రమాల్లో అన్ని వయసుల తెలుగు పిల్లలు, కళాకారులు తమ ప్రతిభను ప్రదర్శించి ప్రేక్షకులను అలరించారు. నృత్యాలు, సంగీతం, సంప్రదాయ కళారూపాలు వేడుకకు మరింత వైభవాన్ని చేకూర్చాయి. ఈ సందర్భంగా సమన్వయకర్తలు ప్రవీణ్ నీల, మురళీధర్ పగిడేలా మాట్లాడుతూ ఒంటారియో కెనడా తెలుగు ప్రజల సంఘటిత శక్తిని కొనియాడారు. ఓటీఎఫ్ సంస్థకు అందిస్తున్న సహకారానికి కృతజ్ఞతలు తెలిపారు. ఈ వేడుకలకు విశిష్ట అతిథులుగా ఐసిఐసిఐ బ్యాంకు కెనడా సీఈఓ హిమదర్ మద్దిపట్ల, వారి సతీమణి అనిత, ముఖ్య అతిథులుగా పికరింగ్ ఎంపీ జునైటా నాథన్, రీజినల్ కౌన్సిల్ మలీహా షాహిద్ హాజరయ్యారు. ఈ వేడుకల సందర్భంగా స్థానిక వర్తకులను ప్రోత్సహిస్తూ ఏర్పాటు చేసిన విక్రేత కేంద్రాలు కూడా ప్రేక్షకులను ఆకర్షించాయి. కార్యక్రమానికి విచ్చేసిన వారికి రాఫెల్ డ్రా నిర్వహించి 20కి పైగా బహుమతులు ప్రదానం చేయడం జరిగింది. అయిదుగంటల పాటు నిర్వహించిన ఈ కార్యక్రమానికి విచ్చేసిన వారందరికీ ఓటీఎఫ్ ఫుడ్ పార్ట్‌నర్స్ నవరస రెస్టారెంట్ సౌజన్యంతో ఉచితంగా రుచికరమైన తెలుగింటి భోజనం, తినుబండారాలు, తేనీరు ఏర్పాటు చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో కెనడా %-% ఒంటారియో తెలుగు ఫౌండేషన్ సమన్వయకర్తలు మురళీధర్ పగిడేలా, నివాస్ నారు, శ్రీని ఇజ్జాడ, ప్రవీణ్ నీల, ప్రసాద్ ఘట్టి, చంద్ర చల్లా, దీప-నవీన్ సూదిరెడ్డి, మురళి రెడ్డిచెర్ల, వరలక్ష్మి గంధం, మంజూష చేబ్రోలు, భరత్ వేంకటాద్రి, ఝాన్సీ బదాపురి, మహీధర్ ఆలూరి, కళ్యాణ్ కస్తూరి ఇతర శ్రేయోభిలాషులు పాల్గొన్నారు

## జర్మనీలోని వీస్‌బాడన్‌లో దీపావళి వేడుకలు

జర్మనీలోని వీస్‌బాడన్‌లో భారత వాసీ జర్మనీ అసోసియేషన్ మెయిన్జ్ / వీస్‌బాడెన్ ప్రాంతాల నేతృత్వంలో తెలుగు రాష్ట్రాలకు చెందిన వారితోపాటు ఇతర రాష్ట్రాల ప్రజలంతా కలిసి దీపావళి వేడుకలను కనులపండువగా నిర్వహించారు. భారత కాన్సులేట్ జనరల్ సంజయ్ జైస్వాల్ ఈ కార్యక్రమానికి ముఖ్య అతిధిగా హాజరై దీప ప్రజ్వలన చేశారు. ఈ సందర్భంగా ఒడిశాలో విద్య, వైద్య రంగాల్లో సుస్థిర అభివృద్ధికి కృషిచేసిన ఉర్సులా హెరాల్డ్, భారత్‌లో చిన్నారుల సంక్షేమానికి కృషిచేసిన డాక్టర్ మెడ్ గుంథర్ స్పాన్‌ను నిర్వాహకులు సన్మానించారు. అనంతరం వేడుకల్లో తెలంగాణలోని కరీంనగర్ జిల్లాకు చెందిన బి.అనన్య తెలుగు, తమిళం, కన్నడ, మలయాళం, హిందీ బాషల్లో పాటలు పాడి అలరించారు. సంప్రదాయ నృత్య ప్రదర్శనలు అలరించాయి. ఈ వేడుకల్లో 400 భారతీయ కుటుంబాలు పాల్గొన్నాయి.




## విశాఖ వాసి అభిషేక్‌కు అమెరికాలో అరుదైన గౌరవం



అమెరికాలోని ఈక్వ్యూ ఫర్ పీస్ వరల్డ్ వైడ్‌సంస్థ వైస్ ప్రెసిడెంట్‌గా విశాఖకు చెందిన డాక్టర్ చల్లా కృష్ణవీర్ అభిషేక్ ఎంపికయ్యారు. ఈ మేరకు సంస్థ అధ్యక్షుడు ప్రొఫెసర్ మాట్ పెరెల్ స్టెయిన్ అధికారికంగా సమాచారం ఇచ్చినట్లు కృష్ణవీర్ వెల్లడిరచారు. ప్రపంచ వ్యాప్తంగా య-ువతలో సానుకూల మానసిక ఆరోగ్యం, భావోద్వేగ మేధస్సు, కోపం లేని జీవనం, అంతర్గత శాంతిని ప్రోత్సహించడానికి ఈక్వ్యూ ఫర్ పీస్ సంస్థ పని చేస్తోందని కృష్ణవీర్ అభిషేక్ తెలిపారు. డాక్టర్ కృష్ణవీర్ ఆంధ్ర యూనివర్సిటీతో పాటు వివిధ విద్యాలయాల్లో విద్యార్థుల అభ్యున్నతి, వ్యక్తిత్వ వికాసానికి దోహదపడేలా కార్యక్రమాలు నిర్వహిస్తున్నారు. ఈక్వ్యూ ఫర్ పీస్ సంస్థ వైస్ ప్రెసిడెంట్‌గా ప్రపంచ వ్యాప్తంగా కార్యక్రమాలు నిర్వహించే అవకాశం లభించడం వల్ల కృష్ణవీర్‌ను పలువురు అభినందించారు.

## న్యూయార్క్ మేయర్‌గా భారత సంతతికి చెందిన జోహ్రాన్ మమ్దానీ



అగ్రరాజ్యం అమెరికాలో అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ పార్టీకి గట్టి షాక్ తగిలింది. అమెరికాలో పలు పదవులకు జరిగిన ఎన్నికల్లో భారతతి సంతతికి చెందిన వ్యక్తులు, డెమోక్రాట్లు తమ హవా కొనసాగించారు. యూఎస్ ఆర్థిక రాజధాని న్యూయార్క్, వర్జీనియాలో జరిగిన తాజా ఎన్నికల్లో డెమోక్రటిక్ పార్టీ అభ్యర్థులు, భారత సంతతికి చెందిన వ్యక్తులు విజయం సాధించారు. న్యూయార్క్ మేయర్ ఎన్నికల్లో భారత సంతతికి చెందిన జోహ్రాన్ మమ్దానీ విజయం సాధించారు. ఈ ఘనత సాధించిన తొలి ముస్లిం, భారత సంతతి, ఆఫ్రికన్ సంతతికి చెందిన తొలి మేయర్‌గా ఆయన రికార్డు సృష్టించారు. 34 ఏండ్ల మమ్దానీ జూన్‌లో జరిగిన డెమోక్రాటిక్ ప్రైమరీ ఎన్నికల్లో ఘన విజయం సాధించి మేయర్ అభ్యర్థిగా నిలిచారు. తాజాగా జరిగిన మేయర్ ఎన్నికల్లో స్వతంత్ర అభ్యర్థిగా పోటీ చేసిన మాజీ గవర్నర్ ఆండ్రూ క్యూమోపై మమ్దానీ విజయం సాధించారు.

## వర్జీనియా లెఫ్టినెంట్ గవర్నర్‌గా హైదరాబాదీ మహిళ



అమెరికా లో పలు పదవులకు జరిగిన ఎన్నికల్లో రిపబ్లికన్ పార్టీకి గట్టి షాక్ తగిలింది. ఈ ఎన్నికల్లో డెమోక్రాట్లు తమ సత్తా చాటారు. యూఎస్ ఆర్థిక రాజధాని న్యూయార్క్ నగర మేయర్‌గా భారత సంతతికి చెందిన జోహ్రాన్ మమ్దానీ విజయం సాధించిన విషయం తెలిసిందే. ఇక వర్జీనియాలో జరిగిన ఎల్జీ ఎన్నికల్లో మరో భారత సంతతికి చెందిన మహిళ సత్తా చాటారు. వర్జీనియా లెఫ్టినెంట్ గవర్నర్ గా భారత సంతతికి చెందిన డెమోక్రటిక్ అభ్యర్థిని గజాలా హాష్మీ విజయం సాధించారు. రిపబ్లికన్ పార్టీ అభ్యర్థి జాన్ రీడ్‌పై భారీ మెజారిటీతో గెలుపొందారు. హాష్మీ 15వ సెనెటోరియల్ జిల్లాకు ప్రాతినిధ్యం వహిస్తున్నారు. వర్జీనియా సెనేట్‌లో పనిచేసిన మొదటి ముస్లిం, తొలి దక్షిణాసియా అమెరికన్ గజాలా. ఈమె భారత సంతతికి చెందిన మహిళే కాదు.. హైదరాబాద్ వాసి కూడా.



## యూఏఈలో తెలుగు వ్యక్తికి రూ. 240 కోట్ల లాటరీ జాక్ పాట్

అబుదాబిలో నివసిస్తున్న 29 ఏళ్ల అనిల్‌కుమార్ బొల్లా అనే ఏపీ యువకుడు యూఏఈ లాటరీ చరిత్రలోనే అతి పెద్దదైన 100 మిలియన్ దిర్హామ్‌లు (సుమారు రూ. 240 కోట్లకు పైగా) జాక్‌పాట్‌ను గెలుచుకున్నాడు. అక్టోబరు 18న జరిగిన 23వ లక్కీ డే డ్రాలో అనిల్‌కుమార్ ఈ బహుమతిని గెలుచుకున్నట్టు లాటరీ నిర్వాహకులు వెల్లడించారు. తన విజయం గురించి అనిల్‌కుమార్ మాట్లాడుతూ తాను ప్రత్యేకంగా మ్యాజిక్ ఏమీ చేయలేదని, ఈజీ పిక్ ద్వారా టికెట్‌ను ఎంచుకున్నానని తెలిపాడు. కానీ ఆ టికెట్‌లోని చివరి నంబర్ చాలా ప్రత్యేకమని, అది తన తల్లి పుట్టిన రోజు అని చెప్పాడు. గెలిచిన విషయం తెలియగానే, తాను సోఫాలో కూర్చుని షాక్‌లో ఉండిపోయానని తన ఆనందాన్ని పంచుకున్నాడు. పెద్ద మొత్తంలో డబ్బు రావడంతో, ఆ డబ్బును బాధ్యతాయుతంగా ఖర్చు చేయాలని, సరైన మార్గంలో పెట్టుబడి పెట్టాలని ఆలోచిస్తున్నట్టు చెప్పాడు.



## తెలుగు అసోసియేషన్ ఆఫ్ జపాన్ (TAJ) ఆధ్వర్యంలో కార్తీకమాస వనభోజనాలు

జపాన్ లోని టోక్యో నగరంలో వుంటున్న తెలుగు వారు తెలుగు సంస్కృతిని పండుగలను కలిసి జరుపుకోవడంలో ముందు వుంటారు. కార్తీక మాసం సందర్భంగా అందరూ కలిసి వనభోజనా చేయడం ఆనవాయితీగా వస్తుంది, కావున టోక్యో నగరంలో వుంటున్న తెలుగు వారు ఎప్పటిలాగే ఈసారి కూడా కలిసి కార్తీక మాస వనభోజనాలను ఏర్పాటు చేశారు. హిగాషీ ఒజిమా లోని కొమట్సుగవ పార్క్ లో ఘనంగా నిర్వహించారు. పిల్లలు పెద్దలు ఎంతో ఉత్సాహంగా గడిపారు. ఉదయం 11 నుండి సాయంత్రం 4 వరకు, పెద్దలు తాడుతో టగ్ ఆఫ్ వార్ గేమ్స్ ఆడగా పిల్లలు ఆట పాటలతో ఉత్సాహంగా గడిపారు. పాట్ శాకాహార భోజనంతో వన భోజనాలు ఎంతో రుచికరంగా ఆరగించారు. ఇంత మంచి కార్యక్రమాన్ని ఏర్పాటు చేసిన అసోసియేషన్ అధ్యక్షుడు , కమిటీ సభ్యులు, మరియు వాలంటీర్స్ కు సహకరించిన అందరికీ ధన్యవాదాలు తెలిపారు.





## జర్మనీలో వైభవంగా శ్రీ వేంకటేశ్వరస్వామి కల్యాణ మహోత్సవం

జర్మనీలోని ఫ్రాంక్ఫర్ట్ నగరంలో తిరుమల వైభవాన్ని ప్రతిబింబిస్తూ, శ్రీ వెంకటేశ్వర స్వామి కళ్యాణ మహోత్సవం అత్యంత భక్తిశ్రద్ధల మధ్య ఘనంగా నిర్వహించారు. తిరుమల తిరుపతి దేవస్థానం (టిటిడి), ఆంధ్రప్రదేశ్ నాన్ రెసిడెంట్ తెలుగు సొసైటీ (ఏపీఎన్ ఆర్ టిఎస్) సహకారంతో ఈ వేడుకను జరిపారు. శ్రీ బాలాజీ వేదిక్ సెంటర్ జర్మని (ఎస్ బి విసి)ఆధ్వర్యంలో ఈ దివ్య మహోత్సవం జరిగింది. టిటిడి డెప్యూటి ఇ.ఇ. మల్లయ్య పర్యవేక్షణలో టిటిడి వేద పండితుల బృందం వేద ఆచారాలతో, శాస్త్రోక్తంగా శ్రీవారి కళ్యాణ కృతువును నిర్వహించింది. వేద మంత్రోచ్చారణలు, సాంప్రదాయ సంగీతం, మంగళ వాయిద్యాలు, పుష్ప అలంకరణలతో వేదిక మొత్తం ఆధ్యాత్మిక వాతావరణంతో నిండిపోయింది. ఈ కార్యక్రమానికి కాన్సులేట్ జెనరల్ ఆఫ్ ఇండియా కాన్సులేట్ జెనరల్ శుచితా కిషోర్, మేయర్ హెల్మ్, ఇంకా ప్రతినిధులు వారి కుటుంబ సభ్యులతో కలిసి హాజరై, శ్రీవారి దివ్య ఆశీస్సులను పొందారు. విదేశీ నేలపై భారతీయ సంస్కృతికి లభించిన ఈ గౌరవం అందరినీ ఆనందభరితులను చేసింది. శ్రీదేవి, భూదేవి సమేత శ్రీ వెంకటేశ్వర స్వామి వారి దివ్య కళ్యాణ ఘట్టాన్ని ప్రత్యక్షంగా వీక్షించిన భక్తులు పులకించిపోయారు. అర్చకులు తిరుమలలో జరిగే విధంగా కళ్యాణ కార్యక్రమాన్ని కన్నుల పండుగగా తీర్చిదిద్దారు. వేదిక మొత్తం గోవిందా గోవిందా నినాదాలతో మారుమోగింది. కళ్యాణ మహోత్సవంతో పాటు వేద పారాయణం, సాంప్రదాయ అలంకరణలతో ఈ వేడుక ఒక ఆధ్యాత్మికంగా సుసంపన్నమైన పండుగ వాతావరణాన్ని సృష్టించింది. ఈ పవిత్ర వేడుకలో తెలుగు, తమిళ, కన్నడ, ఇంకా ఇతర భారతీయ రాష్ట్రాల భక్తులతో పాటు, అనేకమంది విదేశీ భక్తులు కూడా పాల్గొని ఆధ్యాత్మిక ఆనందాన్ని ఆస్వాదించారు. అనంతరం భక్తులకు టిటిడి లడ్డు ప్రసాదం, కళ్యాణ ప్రసాదం పంపిణీ చేశారు. ఈ కార్యక్రమ నిర్వాహకులు శ్రీక్రిష్ణ జవ్వాజి, సూర్య ప్రకాష్ వెలగా మాట్లాడుతూ, ఫ్రాంక్ఫర్ట్ లో నివసిస్తున్న తెలుగు ప్రజలకు ఈ కళ్యాణోత్సవం ద్వారా ఆధ్యాత్మిక అనుభూతి కలిగించగలగడం తమ భాగ్యమని చెప్పారు. ఈ కార్యక్రమంలో సభ్యులు సుబ్బారావు కొర్లెపర, పూర్ణ కొర్లెపర, దిలీప్‌కుమార్, ప్రసాద్ నందమూరి తదితరులు పాల్గొన్నారు. మ్యూనిచ్, హెంబర్గ్ నగరాల నుంచి ప్రతినిధులు టిట్టు మద్దిపట్ల. డా. శివశంకర్ హాజరయ్యారు. యూరప్, యూకే కల్యాణం ప్రధాన కో ఆర్డినేటర్ డాక్టర్ కిశోర్ చలసాని సారథ్యంలో డాక్టర్ శ్రీకాంత్, సుమంత్ కొర్రపాటి తదితరులు ఈ కార్యక్రమాన్ని సమన్వయం చేయడంలో కీలకపాత్ర పోషించారు.





## మచిలీపట్నం తుఫాన్ బాధిత వలస కుటుంబాలకు తానా అన్నదానం

తుఫాన్ ప్రభావంతో ఆకలి బాధలు ఎదుర్కొంటున్న వలస కుటుంబాలకు మానవతా సహాయం అందించేందుకు తెలుగు అసోసియేషన్ ఆఫ్ నార్త్ అమెరికా (తానా) ముందుకొచ్చింది. మచిలీపట్నం సమీపంలోని చిన్న కరగ్రహారం ప్రాంతంలో వలస కుటుంబాలకు తానా ఆధ్వర్యంలో భోజన ఏర్పాట్లు చేపట్టారు. ఈ కార్యక్రమానికి తానా అధ్యక్షుడు నరేన్ కొడాలి, ఎగ్జిక్యూటివ్ వైస్ ప్రెసిడెంట్ శ్రీనివాస్ లావు, మరియు కోశాధికారి రాజా కసుకుర్తి సహకారం అందించారు. తుఫాన్ కారణంగా పిల్లలతో ఇళ్లలోనే చిక్కుకుపోయిన కుటుంబాలు ఆకలితో ఇబ్బందులు పడుతుండగా, తానా అందించిన భోజనం వారికి ఉపశమనంగా మారింది. "మేము ఎక్కడికీ వెళ్లలేకపోయాం%ా% పిల్లలకి ఆహారం కూడా లేదు. తానా చేసిన సహాయం మాకు కొత్త ఆశను ఇచ్చింది," అని బాధిత కుటుంబాలు కృతజ్ఞతలు తెలియజేశాయి. ఈ సేవా కార్యక్రమాన్ని విజయవాడ హెల్పింగ్ హాండ్స్ సమన్వయపరచగా, తానా ప్రతినిధులు వారి సహకారానికి ధన్యవాదాలు తెలిపారు. ప్రకృతి విపత్తుల సమయంలో ఇబ్బందులు పడుతున్న వారికి మానవతా దృక్పథంతో సహాయం అందించడం తానా సంస్థ యొక్క స్థిరమైన సేవా స్ఫూర్తిని మరోసారి ప్రతిబింబించింది.




## మంథా తుఫాన్ బాధితులకు తానా మానవతా సహాయం - ఒంగోలులో అన్నదానం కార్యక్రమం

ప్రకృతి విపత్తు మంథా తుఫాన్ కారణంగా ఇబ్బందులు ఎదుర్కొంటున్న కుటుంబాలకు సాయంగా, తెలుగు అసోసియేషన్ ఆఫ్ నార్త్ అమెరికా (తానా) మానవతా సేవా కార్యక్రమాన్ని చేపట్టింది. తానా అధ్యక్షుడు నరేన్ కొడాలి, ఉపాధ్యక్షుడు శ్రీనివాస్ లావు, మరియు కార్యదర్శి రాజా కసుకుర్తి సహకారము మరియు మార్గదర్శకత్వంలో, సూర్యశ్రీ దివ్యాంగుల చారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో ఒంగోలు నగరంలోని దత్తాత్రేయ కాలనీ మరియు బలరాం కాలనీ ప్రాంతాలలో సుమారు 600 మందికి అన్నదానం నిర్వహించారు. బాధితులకు వేడి భోజనం, అరటి పండ్లు, వాటర్ బాటిల్స్ అందజేసి తానా సేవా దృక్పథాన్ని మరోసారి ప్రదర్శించింది. ఈ సందర్భంగా ట్రస్ట్ వ్యవస్థాపక అధ్యక్షుడు మండవ మురళీకృష్ణ మాట్లాడుతూ, "ప్రకృతి విపత్తుల సమయంలో మనసున్న వారు ముందుకు రావడం సమాజం బలాన్ని చూపిస్తుంది. తానా సహకారంతో ఈ రోజు ఇబ్బందులు పడుతున్న కుటుంబాలకు అన్నదానం చేయగలిగాం," అని తెలిపారు. భవిష్యత్తులో కూడా వరదలు లేదా ఇతర విపత్తుల కారణంగా ఇబ్బందులు పడుతున్న ప్రజలకు తానా మరియు సూర్యశ్రీ ట్రస్ట్ కలిసి సహాయం చేస్తామని ఆయన హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో ట్రస్ట్ చైర్మన్ సయ్యద్ సహనాజ్, కార్యదర్శి షేక్ సర్దార్ భాష, గౌరవ సలహాదారుడు మండవ సుబ్బారావు, జనసేవ శ్రీనివాస్, మేడిశెట్టి సుబ్బారావు, కల్లూరి లక్ష్మయ్య మరియు ఇతరులు పాల్గొన్నారు. "కేవలం విదేశాల్లోనే కాదు, స్వదేశంలో కూడా ప్రతి అవసరమైన వ్యక్తికి సహాయం చేయడమే." మా సేవల లక్ష్యం అని తానా ప్రతినిధులు ఈ సందర్భంగా తెలిపారు.



## విజయవంతమైన తానా న్యూజెర్సీ హైకింగ్ ఈవెంట్ "బెటర్ టుమారో బిగిన్స్ విత్ ఎ స్టెప్'

ఆహ్లాదకరమైన వాతావరణంలో, తానా న్యూజెర్సీ విభాగం నిర్వహించిన హైకింగ్ ఈవెంట్ శనివారం ఉదయం సౌర్లాండ్ మౌంటెన్ హైకింగ్ ట్రయిల్ హిల్స్ బరో లో ఘనంగా జరిగింది. 100 మందికి పైగా సభ్యులు మరియు కుటుంబాలు పాల్గొని ప్రకృతిలో నడకను ఆస్వాదించారు. ఈ కార్యక్రమం ఆరోగ్యం, మానసిక ఉల్లాసం మరియు ప్రకృతితో బంధాన్ని పెంపొందించడమే లక్ష్యంగా నిర్వహించబడింది.

తానా నాయకత్వం "మన యువత – మన వారసత్వం" అనే నినాదాన్ని గుర్తు చేస్తూ, యువత ముందుండి నేతృత్వం వహించినందుకు ఆనందాన్ని వ్యక్తంచేసింది. ఈ తరహా కార్యక్రమాలు అమెరికాలో భారత ( తెలుగు వాళ్ళ ) వారసత్వాన్ని, సాంస్కృతిక విలువలను, సేవా కార్యక్రమాలను పెంపొందించడంలో ఎంతగానో దోహదపడతాయని పేర్కొంది. తానా యూత్ కోఆర్డినేటర్ శ్రీనివాస్ చెరుకూరి మరియు హైకింగ్ కోఆర్డినేటర్ దశరథ తలపనేని పాల్గొన్న



అందరికి పేరు పేరునా ధన్యవాదాలు తెలిపారు. "ప్రతిఒక్కరి ఉత్సాహం వల్లే ఈ కార్యక్రమం విజయవంతమైంది" అని వారు పేర్కొన్నారు. ఈ సందర్భంగా హైకింగ్ కోఆర్డినేటర్ దశరథ తలపనేని, యూత్ కోఆర్డినేటర్ శ్రీనివాస్ చెరుకూరి కార్యక్రమంలో పాల్గొన్న తానా లీడర్షిప్ ఫౌండేషన్ ట్రస్టీలు శ్రీనివాస్ ఒరుగంటి, సతీష్ మేకా, న్యూజెర్సీ ప్రాంతీయ ప్రతినిధి సుధీర్చంద్ నరేపాలేపు , కోశాధికారి రాజా కసుకుర్తి లకు ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. తానా అధ్యక్షులు నరేన్ కొడాలి మరియు కార్యనిర్వాహక ఉపాధ్యక్షుడు శ్రీనివాస్ లావు పాల్గొన్న వారందరికీ అభినందనలు తెలియజేస్తూ, స్థానిక నాయకత్వానికి శుభాకాంక్షలు పంపించారు. కార్యక్రమం అనంతరం ఆహార్ రెస్టారెంట్ వారు రుచికరమైన బ్రేక్ఫాస్ట్ అందించటం జరిగింది.







# న్యూజెర్సీలో "చిత్ర గాన లహరి" ఘన విజయం - తానా, కళావేదిక, గుడ్ వైబ్స్ ఆధ్వర్యంలో సంగీత మధురిమ

తానా, కళావేదిక, గుడ్ వైబ్స్ ఆధ్వర్యంలో "చిత్ర గాన లహరి" న్యూజెర్సీ ప్రేక్షకులను మంత్రముగ్ధులను చేసింది. తెలుగు అసోసియేషన్ ఆఫ్ నార్త్ అమెరికా (తానా), గుడ్ వైబ్స్ ఈవెంట్స్ మరియు కళావేదిక సంయుక్త ఆధ్వర్యంలో న్యూజెర్సీ రాష్ట్రం, ప్లెయిన్‌ఫీల్డ్ హై స్కూల్ ఆడిటోరియంలో జరిగిన తెలుగు సంగీత విహారం "చిత్ర గాన లహరి" ఘన విజయాన్ని సాధించింది.

పద్మభూషణ్ కె.ఎస్. చిత్ర గారు, గాయకుడు శ్రీకృష్ణ మరియు ప్రతిభావంతమైన వాద్యకారులతో కలిసి ప్రదర్శించిన ఈ సంగీత కచేరీ సుమారు 2000 మంది ప్రేక్షకులను ఆకట్టుకుంది. ఆడిటోరియం మొత్తం నాస్టాల్జియా, రాగాలు, భావోద్వేగాలతో నిండిపోయింది.నాలుగు గంటలన్నర పాటు సాగిన ఈ సంగీత విహారం ప్రేక్షకులను మంత్రముగ్ధులను చేసింది. పాత తెలుగు పాటలు, అద్భుతమైన సంగీత సమ్మేళనం, అభిమానుల చప్పట్లు, స్టాండింగ్ ఓవేషన్లతో కార్యక్రమం ఉత్సాహభరితంగా కొనసాగింది. చాలా మంది ప్రేక్షకులు ఈ కార్యక్రమాన్ని "కాలేజీ రోజుల్ని గుర్తు చేసిన మధురస్మృతి"గా పేర్కొన్నారు.కార్యక్రమం సందర్భంగా పద్మభూషణ్ కె.ఎస్. చిత్ర గారికి న్యూజెర్సీ రాష్ట్ర ప్రతినిధులు మరియు ఎడిసన్ నగర మేయర్ శామ్ జోషి గారి చేతులమీదుగా న్యూజెర్సీ రాష్ట్రం మరియు ఎడిసన్ టౌన్‌షిప్



ప్రొక్లమేషన్లు అందజేయడం విశేషం.

తానా కోశాధికారి రాజా కసుకుర్తి మాట్లాడుతూ, "న్యూజెర్సీలో ఈ అద్భుతమైన సంగీత విహారం నిర్వహించినందుకు చిత్ర గారికి మనస్ఫూర్తిగా ధన్యవాదాలు. ఇటీవల డెట్రాయిట్ తానా కాన్ఫరెన్స్‌లో ఆమె ఆరోగ్య కారణాల వల్ల పాల్గొనలేకపోయినా, ఈరోజు ప్రదర్శన ఆ లోటును పూరించింది," అన్నారు.

అలాగే ఆయన కళావేదిక అధ్యక్షురాలు స్వాతి అట్లూరిని కళాకారులు, విద్యార్థులను ప్రోత్సహిస్తున్నందుకు అభినందించగా, గుడ్ వైబ్స్ ఈవెంట్స్ అధ్యక్షురాలు స్రవంతి చుక్కపల్లిని అద్భుతమైన సమన్వయం మరియు కార్యక్రమ నిర్వహణకు అభినందించారు. కళావేదిక అధ్యక్షురాలు స్వాతి అట్లూరి మరియు తానా బోర్డు సభ్యుడు రవి పొట్లూరి గార్లు ఈ విజయవంతమైన కార్యక్రమంలో సహకరించిన ప్రేక్షకులు, స్థానిక సంస్థలకు ధన్యవాదాలు తెలిపారు.ఈ కార్యక్రమాన్ని తానా న్యూజెర్సీ రీజనల్ కోఆర్డినేటర్ సుధీర్ నరేపాలుపు, ఎడిసన్ సిటీ కల్చరల్ కోఆర్డినేటర్ ఉజ్వల్ కస్తాల, తానా కోశాధికారి రాజా కసుకుర్తి, తానా ఫౌండేషన్ ట్రస్టీలు శ్రీనివాస్ ఒరుగంటి, సతీష్ మేకా, మరియు యూత్ కోఆర్డినేటర్ శ్రీనివాస్ చెరుకూరి సమన్వయపరిచారు. అలాగే తానా న్యూయార్క్ రీజనల్ కోఆర్డినేటర్ శ్రీనివాస్ భారతవారపు, మిడ్ అట్లాంటిక్ రీజనల్ కోఆర్డినేటర్ ఫణి కంఠేటి తదితరులు పాల్గొన్నారు.

తానా అధ్యక్షుడు నరేన్ కొడాలి మరియు ఎగ్జిక్యూటివ్ వైస్ ప్రెసిడెంట్ శ్రీనివాస్ లావు గార్లు ఈ అద్భుతమైన కార్యక్రమాన్ని విజయవంతం చేసిన తానా బృందానికి, భాగస్వామ్య సంస్థలకు, వాలంటీర్లకు అభినందనలు తెలియజేస్తూ, "తెలుగు కళా, సంగీత పరంపరలను అమెరికాలో ప్రతిధ్వనింపజేసిన తానా గర్వకారణమైన కార్యక్రమం ఇది" అని పేర్కొన్నారు.

# తానా ఆధ్వర్యంలో బాల సాహిత్య భేరి

బాలల దినోత్సవాన్ని (నవంబర్ 14) పురస్కరించుకుని తానా సాహిత్య విభాగం, తానా ప్రపంచ సాహిత్య వేదిక ఆధ్వర్యంలో అంతర్జాతీయ బాల సాహిత్య భేరి ని నిర్వహిస్తుంది. అందుకోసం ప్రపంచవ్యాప్తంగా బాల సాహితీవేత్తలకు ఆహ్వానం పలుకుతోంది. 2025, నవంబర్ 30వ తేదీన బాల సాహిత్య భేరి పేరుతో అంతర్జాతీయ అంతర్జాల శతాధిక బాల కవుల సమ్మేళనం నిర్వహిస్తున్నామని తానా ఒక ప్రకటనలో వెల్లడించింది. ఈ కార్యక్రమంలో విశ్వవ్యాప్తంగా ఉన్న బాల, బాలికలు, కథ, వచన కవిత, గేయం, పద్యం తదితర విభాగాల్లో తమ స్వీయ రచనలను వినిపించాలని సూచించింది. ఒక్కొక్కరికి 3 నిమిషాల సమయం కేటాయించినట్లు వివరించింది. 5 నుంచి 15 సంవత్సరాల గల బాల, బాలికలు, పైన తెలిపిన విభాగాల్లో ఏదో ఒక అంశానికి సంబంధించి ఒక పేజీ మించకుండా రాయాలని కోరింది. అలాగే వారి పేరు, ఊరు, తరగతి, దేశం, ఫోన్ , తదితర వివరాలను o91 9121081595 వాట్సాప్ నంబర్‌కు గడువులోపు అంటే, నవంబర్ 14వ తేదీలోపు పంపాలని తానా స్పష్టం చేసింది. ఈ ఎంపికైన విద్యార్థులకు నవంబర్ 30వ తేదీన తానా అంతర్జాతీయ అంతర్జాల దృశ్య సమావేశంలో పాల్గొనే అవకాశం కల్పిస్తామని పేర్కొంది. భారత కాలమానం ప్రకారం ఉదయం 9 గంటలకు ప్రారంభమై, రాత్రి 10 గంటల వరకు అంటే 13 గంటలపాటు ఈ కార్యక్రమం నిర్విఘ్నంగా జరుగుతుందని చెప్పింది. ఈ ప్రతిష్టాత్మక కార్యక్రమంలో పాల్గొనే బాల, బాలికలకు ప్రశంసా పత్రాలు అందజేస్తామని తానా అధ్యక్షుడు డా.నరేన్ కొడాలి, తానా ప్రపంచ సాహిత్య వేదిక నిర్వాహకులు డా.ప్రసాద్ తోటకూర, సమన్వయకర్త చిగురుమళ్ల శ్రీనివాస్ తెలిపారు.



# తానా మిడ్ అట్లాంటిక్ లేడీస్ నైట్ కి విశేష స్పందన

అమెరికా ఫిలడెల్ఫియాలో తానా మిడ్ అట్లాంటిక్ ఆధ్వర్యంలో నిర్వహించే కార్యక్రమాల్లో భాగంగా అక్టోబర్ 18న పెన్సిల్వేనియాలోని గ్లెన్మూర్లోని గ్రిఫిత్ హాల్లో దీపావళి లేడీస్ నైట్-2025 కార్యక్రమం జరిగింది. ఈ ఈవెంట్‌కు మహిళల నుంచి విశేష స్పందన వచ్చింది. సెలబ్రిటీలు లేకుండా మహిళలే ముఖ్య అతిథులుగా, మహిళలే స్వయంగా నిర్వహించిన ఈ కార్యక్రమానికి దాదాపు 300మందికిపైగా హాజరై ఉల్లాసంగా, ఉత్సాహంగా వేడుకల్లో పాల్గొన్నారు. ఎప్పుడూ పనుల ఒత్తిడితో సతమతమయ్యే మహిళలకు ఈ కార్యక్రమం రిలీఫ్ ఇవ్వడంతోపాటు కొత్త శక్తిని ఇచ్చేలా ఏర్పాట్లు ఉన్నాయని కార్యక్రమానికి వచ్చినవారు చెప్పడం విశేషం. ఇంతమంది రావడం తానా సంస్థ నిర్వహించే లేడీస్ నైట్ కార్యక్రమానికి మహిళల్లో ఉన్న ఆసక్తిని తెలియజేసింది. ఈ వేడుకలో ఉల్లాసభరితమైన సంగీతం, డీజే, కళ్లు చెదిరే నృత్య ప్రదర్శనలు, సరదా ఆటలు, స్టైలిష్ ఫ్యాషన్ షోలు వంటి అనేక కార్యక్రమాలు అందరినీ ఎంతగానో ఆకట్టుకున్నాయి. పాటలు, నృత్యాలతోపాటు ర్యాంప్ వాక్ ప్రదర్శనలు హైలైట్‌గా నిలిచాయి. హాజరైన ప్రతి ఒక్కరికీ ఇది మరచిపోలేని ఆనందకరమైన కార్యక్రమంగా నిలిచింది. శ్వేత కొమ్మోజి తన అద్భుతమైన యాంకరింగ్‌తో అతిథులను అలరించారు. గాయని శ్రావణి చిట్టా అద్భుతమైన పాటలతో మంత్రముగ్ధులను చేశారు. తానా మిడ్-అట్లాంటిక్ ఉమెన్స్ కోఆర్డినేటర్ సరోజ పావులూరి, తన టీమ్‌తో కలిసి ఈ వేడుకలను విజయవంతంగా నిర్వహించారు. భవాని క్రోతపల్లి, మైత్రి రెడ్డి నూకల, బిందు లంక, మనీషా మేక, రమ్య మాలెంపాటి, రవీణ తుమ్మల, దీప్తి కోక, భవాని మామిడి, నీలిమ వొలెట్టి తదితరులు ఈ వేడుక విజయవంతానికి శ్రమించారు. ప్రతి సంవత్సరం తానా ఆధ్వర్యంలో మార్చ్‌లో విమెన్స్ డే, అక్టోబర్‌లో లేడీస్ నైట్ జరుపుకోవాలని ఆకాంక్షించారు. తానా బోర్డ్ డైరెక్టర్ రవి పొట్లూరి మార్గదర్శకత్వంలో ఈ వేడుకలు జరిగాయి. నమస్తే ఇండియా రెస్టారెంట్ వారి విందు భోజనాలు, స్వర్ణ జ్యువెలర్స్ తదితర స్పాన్సర్లు అందించిన సహాయానికి ఈ సందర్భంగా నిర్వాహకులు కృతజ్ఞతలు తెలిపారు.

తానా అధ్యక్షుడు డాక్టర్. నరేన్ కొడాలి, బోర్డ్ డైరెక్టర్ రవి పొట్లూరి, మిడ్-అట్లాంటిక్ ప్రాంతీయ ప్రతినిధి ఫణి కంతేటి, బెనిఫిట్ కోఆర్డినేటర్ వెంకట్ సింగు, సతీష్ తుమ్మల హాజరయ్యారు. తానా మిడ్-అట్లాంటిక్ కోర్ టీమ్‌కు చెందిన సునీల్ కోగంటి, గోపి వాగ్వాల, మోహన్ మల్ల, కృష్ణ నందమూరి, సురేష్ యలమంచి, శ్రీకాంత్ గుడూరు, ప్రసాద్ క్రోతపల్లి, చలం పావులూరి, నాగరాజు చింతం, రంజిత్ కోమటి, రవి తేజ ముత్తులకు నిర్వాహకులు ధన్యవాదాలు తెలిపారు.




# తానా విశ్వగురుకులం సిద్ధాంతంతో కిలిమంజారో శిఖరం పైకి తానా బోర్డు అఫ్ డైరెక్టర్ సాహస యాత్ర

ఉత్తర అమెరికా తెలుగు సంఘం (TANA) బోర్డు అఫ్ డైరెక్టర్ డా. నాగేంద్ర శ్రీనివాస్ కొడాలి గారు ఆఫ్రికాలోని కిలిమంజారో పర్వతాన్ని విజయవంతంగా అధిరోహించారు. పురాణ ఇతిహాసాల ఆధారంగా రూపొందించిన తానా విశ్వగురుకులం అనే ప్రత్యేక బోధన పద్ధతిని ప్రపంచంలో మరీ ముఖ్యంగా ఉత్తర అమెరికాలో తెలుగు వారికి పరిచయం చెయ్యటంలో భాగంగా, ఈ సాహస యాత్ర సాగించారు. తానా విశ్వ గురుకుల బోధనా వ్యాప్తికి మరియు తానా సిద్ధాంతాలు మరియు వ్యవస్థాపక లక్ష్యాలను మరింత ముందుకు తీసుకువెళ్ళడానికి ఎంతో క్లిష్టమైన 7 సమ్మిట్స్ యాత్రకి శ్రీకారం చుట్టారు. 7 సమ్మిట్స్ (7 ఖండాలలో ఎత్తైన పర్వత శిఖరాలు) అధిరోహించే క్రమం లో భాగంగా ఇప్పటికే మౌంట్ ఎల్బ్రస్ మరియు కిలిమంజారో పర్వతాలను అధిరోహించారు.గత మాసంలో యూరోప్ ఖండంలోనే ఎత్తైన పర్వతం రష్యాలోని మౌంట్ ఎల్బ్రస్ ( 5642 మీటర్లు/ 18,510 అడుగులు) అధిరోహించిన సంగతి మీకు తెలిసిన విషయమే. తానా చేసే సేవా కార్యక్రమాలని ప్రోత్సహించడం తో పాటు 2027 లో జరిగే తానా స్వర్ణోత్సవాలని విజయవంతం చెయ్యాలని వాటికీ అందరి సహాయ సహకారాలు అందించాలని విజ్ఞప్తి చేసారు. కిలిమంజారో పర్వతం టాంజానియాలో ఉంది. ఇది ఆఫ్రికా ఖండంలోనే ఎత్తైన పర్వతం (5895 మీటర్లు/19,341 అడుగులు). ఇది మూడు గొప్ప అగ్నిపర్వత శిఖరాలైన కిబో, మావెన్జీ, షిరా కలయికతో ఏర్పడింది. ఆఫ్రికా ప్రజలు దేవతలు సంచరించే ప్రాంతంగా ఈ పర్వతాన్ని చాలా పవిత్రంగా భావిస్తారు .మౌంట్ ఎల్బ్రస్ రష్యాలోని కకాసస్ పర్వతాల్లో ఉంది. ఇది యూరోప్ ఖండంలోనే ఎత్తైన పర్వతం (5642 మీటర్లు/18,510 అడుగులు). ఈస్ట్, వెస్ట్ శిఖరాల కలయికతో దీనిని ద్విశిఖర అగ్నిపర్వతం అని పిలుస్తారు. గతంలో వోల్కానిక్ చర్యలు జరిగిన సూచనలు ఉన్నాయి.



# జపాన్‌లో సంచలనం.. దేశ తొలి మహిళా ప్రధానిగా సనాయే తకైచి ఎన్నిక

జపాన్ తొలి మహిళా ప్రధానిగా సనే తకైచి చరిత్ర సృష్టించారు. పార్లమెంట్‌లో జరిగిన ఓటింగ్‌లో తకైచి కూటమికి భారీ మద్దతు లభి చింది. 64 ఏండ్ల తకైచిని జపాన్ ఐరన్ లేడీగా అభివర్ణిస్తారు. ఐదేండ్లలో నలుగురు ప్రధానులు మారిన జపాన్‌లో అధికార లిబరల్ డెమోక్రటిక్ పార్టీ (ఎల్‌డీపీ) సంక్షోభంలో చిక్కుకుపోయింది. పార్టీ అంతర్గత కలహాల కారణంగా ప్రధాని షిగెరు ఇషిబా రాజీనామా చేయడంతో అతివాద నేతగా పేరొందిన 64 ఏండ్ల తకైచి పార్టీ అధ్యక్షురాలిగా ఎన్నికయ్యారు. జపాన్ పార్లమెంట్‌లో జరిగిన ఎన్నికలో ఆమె భారీ మెజారిటీతో విజయం సాధించడంతో జపాన్ తొలి మహిళా ప్రధానిగా రికార్డు సృష్టించారు.



# ఫీనిక్స్ యువత ఆధ్వర్యంలో అరిజోనా బృందం కలిసి 145,000 డాలర్లు సమీకరణ బీ శంకర నేత్రాలయానికి అంకితం

ఫీనిక్స్, అరిజోనాలో మెసా ఆర్ట్స్ సెంటర్‌లోని వర్జీనియా జి. పైపర్ రిపర్టరీ థియేటర్ వేదికగా జరిగిన యువత ఆధ్వర్య సాంస్కృతిక వేడుకకు, అనంతరం హాస్య ప్రదర్శనకు ప్రేక్షకులు హర్షధ్వానాలు కురిపించారు. ఈ కార్యక్రమం ద్వారా శంకర నేత్రాలయ యూఎస్ఏ నిర్వహించే మెసు (మొబైల్ నేత్ర శస్త్ర చికిత్స విభాగం) "గ్రామ దత్తత కార్యక్రమం" నేత్ర శిబిరాల కోసం మొత్తం 145,000 డాలర్లు సమీకరించబడ్డాయి. ఈ మొత్తంలో పది మంది దాతల విరాళాలు కీలక పాత్ర పోషించాయి. శంకర యం 1978లో భారతదేశంలో ప్రారంభమైన సేవామూలక నేత్ర వైద్య సంస్థ. అవసరమున్న వారికి నాణ్యమైన కంటి చికిత్స, శస్త్రచికిత్సలు, అవగాహన కార్యక్రమాలు అందించడం దీని ధ్యేయం. ఆసుపత్రి సేవలతో పాటు మెసు ద్వారా గ్రామీణ ప్రాంతాల్లో శిబిరాలు నిర్వహించి తక్షణ నిర్ధారణ, శస్త్రచికిత్సలను అందిస్తోంది. ఈ సేవలకు బలమవుతున్న శంకర నేత్రాలయ యూఎస్ఏ 1988లో అమెరికాలో ఆరంభించిన సేవా ట్రస్ట్. అమెరికా వ్యాప్తంగా ఉన్న స్థానిక శాఖల సమన్వయంతో నిధి సమీకరణ కార్యక్రమాలు నిర్వహించి, మెసు శిబిరాలు మరియు గ్రామ దత్తత కార్యక్రమం వంటి గ్రామీణ నేత్ర ఆరోగ్య సేవలకు ఎడతెరిపిలేని మద్దతు అందిస్తోంది.

మధ్యాహ్నం నిర్వహించిన లి"డాన్స్ ఫర్ విజన్"లిలో సుమారు 160 మంది బాలబాలికలు తెలుగు, తమిళం, కన్నడ, మలయాళం, హిందీ భాషల సొబగులను ప్రతిబింబించే నృత్యాలతో అలరించారు. యోగాంశ్, విశాల్, జోషిత, ఆదిత్య, విరాజ్ సింగ్, సందీప్, ఆరుష్, సామిక్, వంశికా, ఆదితి, అనీష్ వంటి యువ నేతలు ప్రవాహం లాంటి కార్యక్రమ నిర్వహణతో ఆకట్టుకున్నారు. సుధా బాలాజీ, కార్పగం గుణశేఖరన్, శిల్పా ధూళిపాళ్ల, గౌరి సారంగన్, సెల్వగణపతి నాయకత్వంలోని మహిళా కమిటీ సునిశిత సమన్వయంతో బాధ్యతలు విజయవంతంగా నిర్వహించింది. నృత్య గురువులకు సన్మాన పతకాలు, విద్యార్థులందరికీ ప్రశంసాపత్రాలు అందజేశారు. వేదికపై "గ్రామ దత్తత కార్యక్రమం" దాతలను ఘనంగా సన్మానించారు. శ్రీమతి సుజాత గున్నాల, శ్రీ సూరి గున్నాల, డాక్టర్ రూపేష్ కంఠాల, శ్రీమతి మాధవి రెడ్డి, శ్రీ ఆది మోర్రెడ్డి, శ్రీమతి రేఖా రెడ్డి, షైనింగ్ స్ప్రౌట్స్ ఫౌండేషన్ సభ్యులు, శ్రీ విజయ్ రాజ్, శ్రీ తిరు తంగరతినం, శ్రీమతి థామియా దేవి, శ్రీమతి రేవతి, శ్రీ జగదీశ్ బాబు జొన్నాడ, శ్రీమతి సిరిశా, డాక్టర్ అరుణ్ కొల్లి తదితరులు శంకర నేత్ర సేవా లక్ష్యంలో భాగస్వాములవడం పట్ల గర్వం వ్యక్తం చేసి, అరిజోనా బృందం సమష్టి కృషిని అభినందించారు.

సాయంత్రం జరిగిన "విజన్ కోసం నవ్వులు" తమిళ స్టాండ్‌అప్ హాస్య ప్రదర్శనకు హాల్ కిక్కిరిసి నిండింది. రామ్‌కుమార్ తన ఇరవై ఐదవ కార్యక్రమంతో కడుపుబ్బ నవ్వులు పూయించాడు. కార్యక్రమం ముగిసిన అనంతరం అభిమానులతో ఫొటోలు దిగాడుబీ వేదికపై శాలువా, సత్కార పతకంతో ఘన సన్మానం అందించాడు.

## బ్రూనైలో తెలుగు సంఘం దీపావళి వేడుకను సేవా కార్యక్రమాలతో వినూత్నంగా జరుపుకుంది

బందర్ సెరి బేగావాన్, అక్టోబర్ 20న బ్రూనై దారుస్సలాం తెలుగు సంఘం, దీపావళి పండుగను దాతృత్వం మరియు సేవా కార్యక్రమాలతో అర్థవంతంగా జరుపుకుంది. ఈ సందర్భంగా సంఘం సభ్యులు విల్లేజ్ పందాన్ బి ప్రాంతంలోని పాదచారుల మార్గంలో సమాజ శుభ్రత కార్యక్రమం నిర్వహించారు. ఈసారి బృందం ఏడు ట్రక్కుల వ్యర్థ పదార్థాలను సేకరించి, వాటిని టెలిసాయ్ రీసైక్లింగ్ సెంటర్‌కు తరలించింది. ఈ కార్యక్రమానికి సోమునాయుడు దాది మరియు సతీష్ పొలమత్రసెట్టి నాయకత్వం వహించగా, రమేష్ బాబు బదరవూరి మరియు చింత వెంకటేశ్వరరావు మద్దతు అందించారు. పనగా బి గ్రామాధ్యక్షుడు శ్రీ మహమ్మద్ రవియాని బిన్ మోర్నీ గారి నేతృత్వంలోని MPK బృందం సమన్వయం మరియు సహకారం అందించింది. అదే రోజున, సంఘం సభ్యులు రిపాస్ హాస్పిటల్ బ్లడ్ బ్యాంక్ వద్ద రక్తదాన శిబిరం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో 30 మందికి పైగా సభ్యులు పాల్గొన్నారు. మొత్తం 24 యూనిట్ల రక్తం విజయవంతంగా సేకరించబడగా, కొంతమంది సభ్యులు ఆరోగ్య కారణాల వల్ల తమ రక్తదానాన్ని వాయిదా వేసుకున్నారు. ఈ కార్యక్రమాన్ని శ్రీ నవీన్ కుమార్ సురపనేని సమన్వయం చేశారు. ఈ సేవా కార్యక్రమాలకు భారత రాయబారి హిజ్ ఎక్సలెన్సీ శ్రీ రాము అబ్బగాని మరియు శ్రీమతి పుష్పా అబ్బగాని హాజరై, సభ్యులను అభినందించి, సేవా కార్యక్రమాల పట్ల ప్రశంసలు తెలిపారు. తెలుగు సంఘం అధ్యక్షుడు శ్రీ వెంకట రమణ రావు సూర్యదేవర మాట్లాడుతూ "దీపావళి పండుగ ఆత్మీయత, వెలుగు మరియు దాతృత్వానికి ప్రతీక. సమాజానికి సేవ చేయడం, శుభ్రతా కార్యక్రమాలు మరియు రక్తదానం వంటి చర్యలు ఈ పండుగను మరింత అర్థవంతంగా మారుస్తాయి. సభ్యుల ఉత్సాహం మరియు సేవా మనసు సంఘానికి గర్వకారణం," అని తెలిపారు.





## బోస్టన్ లో టిఎజిబి ఆధ్వర్యంలో దసరా, దీపావళి వేడుకలు

తెలుగు అసోసియేషన్ ఆఫ్ గ్రేటర్ బోస్టన్ (టిఎజిబి) ఆధ్వర్యంలో అక్టోబర్ 11న స్థానిక లిటిల్‌టన్ హైస్కూల్‌లో దసరా –దీపావళి ధమాకా కార్యక్రమం అంగరంగ వైభవంగా జరిగింది. బోస్టన్‌లో తొలి భారతీయ కాన్సుల్ జనరల్‌గా నియమితులైన ఎస్. రఘురాంను టీఏజీబీ (టిఎజిబి) సభ్యులు ఘనంగా సత్కరించారు. ఈ కార్యక్రమంలో సంగీతం, నృత్యం, వినోదం సమ్మిళితమైన ప్రదర్శనలు ప్రేక్షకులను అలరించాయి. సాంస్కృతిక విభాగం సక్రమంగా ప్లాన్ చేసిన ఈ కార్యక్రమాలు ప్రేక్షకుల హృదయాలను దోచుకున్నాయి. ఈ సందర్భంగా సంస్థ ప్రెసిడెంట్ శ్రీనివాస్ గొంది మాట్లాడుతూ తెలుగు భాష, సంస్కృతులపై మమకారం ఉన్న ఎస్. రఘురాం బోస్టన్‌లో భారతదేశ ప్రతినిధిగా నియమితులవడం తెలుగు వారికి గౌరవకారణమని వ్యాఖ్యానించారు. తమ సేవలతో కమ్యూనిటీకి ఆదర్శంగా నిలిచిన టీం ఐడ్ వ్యవస్థాపకులు మోహన్ నన్నపనేని, బోస్టన్ ప్రాంత ప్రముఖులు, సమాజసేవకులు రమేష్ బాపనపల్లిని కూడా ఈ సందర్భంగా సత్కరించారు. ప్రెసిడెంట్ శ్రీనివాస్ గొంది నాయకత్వంలో, ప్రెసిడెంట్ ఎలక్ట్ సుధా ముల్పూర్, కార్యదర్శి దీప్తి కొరిపల్లి, కోశాధికారి జగదీశ్ చిన్నం, కల్చరల్ సెక్రెటరీ సుర్య తెలప్రోలు సమన్వయంతో ఈ కార్యక్రమం అద్భుతంగా జరిగింది. అనంతరం కార్యక్రమానికి హాజరైన వారికి పసందైన విందు భోజనాలు ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమంలో ప్రెసిడెంట్ ఎలక్ట్ సుధ ముల్పుర్, కార్యదర్శి దీప్తి కొరిపల్లి, కోశాధికారి జగదీశ చిన్నం, కల్చరల్ సెక్రటరీ సూర్య తెలప్రోలు, సభ్యులు శేషగిరిరెడ్డి, పద్మావతి భిమ్మన, కాళిదాస్ సూరపనేని, ఎక్స్ అఫీషియా మెంబర్ దీప్తి గోరా పాల్గొన్నారు.




# ఛార్లెట్ టిటిఎ బోర్డ్ సమావేశం విజయవంతం

అమెరికాలో జాతీయ తెలుగు సంఘమైన టిటిఎ త్రైమాసిక బోర్డ్ డైరెక్టర్ల సమావేశంచార్లెట్‌లో విజయవంతంగా జరిగింది. ఈ సమావేశానికి టిటిఎ వ్యవస్థాపకులు డాక్టర్. పైళ్ళ మల్లారెడ్డి, టిటిఎ అడ్వయిజరీ ఛైర్ డాక్టర్. విజయపాల్ రెడ్డి, కో-ఛైర్ డాక్టర్ మోహన్ రెడ్డి పాటలోళ్ల, సభ్యులు భరత్ రెడ్డి మాదాడి, శ్రీని అనుగు, అధ్యక్షుడు నవీన్ రెడ్డి మల్లిపెద్ది తదితరులు హాజరయ్యారు. చార్లెట్‌లోనే కన్వెన్షన్ కిక్-ఆఫ్ మీటింగ్ విజయవంతమైంది. ఈ సమావేశంలో ఏకంగా 1.11 మిలియన్ల డాలర్లను నిధులు సేకరించారు. ఒక మెగా కన్వెన్షన్ ప్రారంభ సమావేశానికి ఇంత పెద్ద మొత్తంలో నిధులు సేకరించడం ఇదే మొదటిసారి. ఇది 2026 కన్వెన్షన్ విజయానికి బలమైన పునాదిని వేసిందని చెప్పవచ్చు. ఈ సమావేశంలో టిటిఎ నిర్వహించనున్న వేడుకలపై కూడా చర్చించారు. డిసెంబర్ 25, 2025 న హైదరాబాద్‌లోని శిల్పకళా వేదికలో జరిగే 10వ వార్షికోత్సవ వేడుకలపై, టిటిఎ సేవాడేస్ పై కూడా చర్చించారు. డిసెంబర్ 8 నుండి డిసెంబర్ 22 వరకు తెలంగాణ రాష్ట్రవ్యాప్తంగా సేవా డేస్ కార్యక్రమాలు నిర్వహించనున్నారు. ఈ కార్యక్రమాల కోసం 10వ వార్షికోత్సవ లోగో, సేవాడేస్ లోగోలను కూడా బోర్డ్ సమావేశంలో ఆవిష్కరించారు. ఈ సమావేశంలో రెండు ప్రధాన ముఖ్యాంశాలపై చర్చించి నిర్ణయం తీసుకున్నారు. టిటిఎ మెగా కన్వెన్షన్ 2026కి కన్వీనర్ గా ప్రవీణ్ చింతాని ఎంపికచేసినట్లు ప్రకటించారు. ఈ కన్వెన్షన్ జూలై 17-19, 2026 తేదీల్లో జరగనుంది.తన జాతీయ స్థాయిని మరింత విస్తరించింది. బోర్డు తమ కుటుంబంలోకి రెండు కొత్త ఛాప్టర్ లను ఆహ్వానించింది. మియామి మరియు అలబామాలో ఇటీవల టిటిఎ ఛాప్టర్ లను ఏర్పాటు చేసిన సంగతి తెలిసిందే. అద్భుతమైన పనితీరు కనబరిచిన ముగ్గురు ప్రాంతీయ ఉపాధ్యక్షులు దిలీప్ స్యాసాని (సిఎల్‌టి), ప్రదీప్ కాయిదపురం (పిహెచ్ఎల్), రాజు పార్థిరెడ్డి (ఎల్ ఎ)లను బోర్డు ప్రత్యేకంగా సన్మానించింది. అలాగే, సంస్థ లక్ష్యాలను ముందుకు తీసుకెళ్లడంలో కృషి చేసిన స్టాండింగ్ కమిటీలను కూడా బోర్డు సభ్యులు అభినందించారు. కన్వెన్షన్ ఏర్పాట్లలో భాగంగా, నాయకత్వ బృందం 2026 కన్వెన్షన్ సెంటర్ వేదికను విస్తృతంగా పరిశీలించింది. బోర్డు అధికారిక మెగా కన్వెన్షన్ లోగోను కొత్తగా ప్రారంభించిన కన్వెన్షన్ వెబ్‌సైట్‌ను ఆవిష్కరించింది. సభ్యత్వం పెరుగుదల మరియు కమ్యూనిటీ భాగస్వామ్యం పెరగడంతో టిటిఎ మరింత పటిష్టంగా వృద్ధి చెందుతోందని ప్రకటించారు.

# అమెరికాలో మనం ఎలా వుండాలి, ఎన్ఆర్ఐ సంఘాల నాయకుల సూచనలు



అమెరికాలో నివసిస్తున్న భారతీయులు, మరీ ముఖ్యంగా కొందరు ప్రవాస తెలుగువారి ప్రవర్తనతో భారతీయులకు చెడ్డపేరు వస్తోంది. కొందరు అవగాహనా రాహిత్యంతో వ్యవహరిస్తుండడంతో ప్రవాస భారతీయుల గౌరవానికి భంగం వాటిల్లుతోంది అని డల్లాస్ లో వక్తలు ఆందోళన వ్యక్తం చేశారు. కొందరి విపరీత పోకడల వల్ల భారతీయులందరూ అపఖ్యాతిని మూటగట్టుకోవాల్సి వస్తోందని చెప్పారు. తోటకూర ప్రసాద్ ఆధ్వర్యంలో డల్లాస్ లో ప్రవాస భారతీయ అవగాహనా సదస్సు నిర్వహించారు. ఈ సదస్సులో స్థానిక చట్టాలు, నియమనిబంధనలు, సాంస్కృతిక విలువలను గౌరవిస్తూ బాధ్యతాయుతంగా ఎలా జీవించాలన్న అంశంపై చర్చించారు. విభిన్న సంస్కృతులు, భాషలు, మతాల ప్రజలు నివసించే అమెరికాలో ఇటీవల జరిగిన కొన్ని సంఘటనలు ప్రవాస భారతీయుల ప్రతిష్ఠను దిగజార్చేలా ఉన్నాయని వక్తలు వాపోయారు. అమెరికా చట్టాల ప్రకారం అనుమతులు లేకుండా వీధుల్లో ఉత్సవాలు జరుపుకోవడం, బాణసంచా కాల్చడం, లౌడ్‌స్పీకర్లు వినియోగించడం ప్రమాదకరమని చెప్పారు. రోడ్లు మూసివేసి జరిపిన ఉత్సవాల వల్ల ఒక అమెరికన్ డ్రైవర్ తుపాకీతో బెదిరించిన ఘటనను ఉదహరించారు. ఇలాంటి వేడుకలు ఆలయ ప్రాంగణాలు లేదా ఖాళీ స్థలాల్లోనే చేసుకోవాలని కోరారు. సినిమా థియేటర్ల వద్ద పాలతో అభిషేకాలు, ఈలలు, డ్యాన్సులు వంటి విపరీత చేష్టల వల్ల అమెరికన్లు మనల్ని చిన్నచూపు చూస్తారని, ఇలాంటి ఘటనలు ప్రవాస భారతీయులపై ప్రతికూల ప్రభావం చూపుతాయని తెలిపారు. రాజకీయ నాయకుల అమెరికా పర్యటనల సందర్భంగా కార్ల ర్యాలీలు, నినాదాలు, హోటళ్ల వద్ద గోల చేయడం సరికాదన్నారు. అమెరికన్లతో స్నేహపూర్వక సంబంధాలు మెరుగుపర్చుకోవాలని చెప్పారు. డాలస్‌ను డల్లాసపురమని, గంటర్‌ను గుంటూరు అని, క్యారల్టన్‌ను కేరళటౌన్ అని పేర్కొనడం వల్ల చులకన భావం ఏర్పడే ప్రమాదం ఉందన్నారు.

దుకాణాల్లో దొంగతనాలు, మద్యం సేవించి వాహనాలు నడపడం, బహిరంగ స్థలాల్లో బిగ్గరగా మాట్లాడడం వంటి పనులతో చెడ్డపేరు వస్తుందని చెప్పారు. సోషల్ మీడియా ద్వారా రాజకీయ విమర్శలు, అనుచిత పోస్టులు అమెరికన్ అధికారుల దృష్టికి వస్తాయని, జాగ్రత్తగా ఉండాలని సూచించారు. ఈ అవగాహనా సదస్సులో తానా, ఆటా, నాటా, నాట్స్, టాన్టెక్స్, టిపాడ్, డేటా, సురభి రేడియో, గ్రేటర్ ఫోర్ట్ వర్త్ హిందూ టెంపుల్ మొదలైన సంస్థల ప్రతినిధులు, వ్యాపార వేత్తలు, ఎన్నో దశాబ్దాలుగా డాలస్ పరిసర ప్రాంతాలలో స్థిర నివాసంఉంటున్న రావు కల్వాల, ఎంవిఎల్ ప్రసాద్, వినోద్ ఉప్పు, చినసత్యం వీర్నపు, రవీంద్ర పాపినేని, రమాప్రసాద్, శ్రీ బండా, వినయ్ కుడితిపూడి, వి.ఆర్ చిన్ని, రాజేశ్వరి ఉదయగిరి, లక్ష్మి పాలేటి, రవి తూపురాని, వెంకట్ నాదెళ్ళ, లెనిన్ వేముల, అనంత్ మల్లవరపు, చంద్రహాస్ మద్దుకూరి, అనిల్ గ్రంధి, శుభాష్ నెలకంటి, విక్రం జంగం, సురేష్ మండువ, రాజేష్ వెల్నాటి, సతీష్ రెడ్డి, విజయ్ కాకర్ల, బాబీ, రఘువీర్ రెడ్డి మర్రిపెద్ది, శ్రీధర్ రెడ్డి కొర్సపాటి, శ్రీనివాస్ గాలి, మాధవి లోకిరెడ్డి, రాజేష్ అడుసుమిల్లి, సురేష్ మండువ, సత్యన్ కళ్యాణ్ దుర్గ్, మురళి వెన్నం మొదలైన ప్రవాస భారతీయనాయకులు హాజరై వారి వారి అభిప్రాయాలను పంచుకున్నారు.

# ఆటిజం బాధితులకు హైదరాబాద్‌లో ఉచిత అసెస్‌మెంట్ క్యాంప్ - చైర్మన్ డాక్టర్ చంద్రశేఖర్ తొడుపునూరి

ఆటిజం గర్భం నుంచే మొదలవుతుంది, మీ పిల్లల జీవితంలోకి ప్రవేశించకముందే దాన్ని అడ్డుకోండి" రెస్‌ప్లైస్ ఆటిజం రీసెర్చి ఇన్‌స్టిట్యూట్ చైర్మన్ డాక్టర్ చంద్రశేఖర్ తొడుపునూరి సూచించారు. ఆటిస్టిక్ సమస్య ఎదుర్కొంటున్న బాలలో గట్-బ్రెయిన్ యాక్సిస్‌ను పరిష్కరించే ఒక ప్రధాన చికిత్స ఫీకల్ మైక్రోబయోటా ట్రాన్స్‌ప్లాంటేషన్ థెరపీని భారతదేశంలో అందిస్తున్న మొట్టమొదటి సంస్థ రెస్‌ప్లైస్ ఆటిజం రీసెర్చి ఇన్‌స్టిట్యూట్ అని అన్నారు. ఆటిజం బాధితులకు హైదరాబాద్‌లోని మణికొండలో రెస్‌ప్లైస్ ఆటిజం రీసెర్చి ఇన్‌స్టిట్యూట్ ఉచిత అసెస్‌మెంట్ క్యాంప్‌ను నిర్వహిస్తోంది. వృత్తిపరంగా కార్డియాలజిస్టు అయిన డా. చంద్రశేఖర్ తొడుపునూరి ఆటిజం లేని తరాన్ని సాధించడానికి వీలుగా విషరహిత గర్భధారణకు వీలు కలిపించే లక్ష్యంతో పేగు - మెదడు కు సంబంధించి శాస్త్ర సాంకేతిక రంగంలో లోతైన పరిశోధనలు సాధించేందుకు వీలుగా రెస్ ప్లైస్ ఇన్సిస్టిట్యూట్ ను స్థాపించారు.




ఈ మూల కారణాలను వెతికే దిశగా 2017 లో ప్రారంభమైన ఈ పరిశోధనలో ప్రధానంగా ఆటిజంతో భాదపడుతున్న చిన్నారులలో పేగు (గట్) మైక్రోబియోమ్ యొక్క పాత్రను అర్థం చేసుకొనే ప్రయత్నాలు జరిగాయి. ఇలా పేగు (గట్) మైక్రోబియోమ్ కు సంబంధించిన సమస్యలకు చికిత్స అందించడం ద్వారా ఆటిజం ఉన్న




చిన్నారుల యొక్క జీవన ప్రమాణాలతో పాటూ వారి యొక్క ప్రవర్తన, నడవడి లక్షణాలు ఏమైనా మార్చగలుగుతామా అన్న దిశలో ఈ పరిశోధనలు సాగాయి. ఈ పరిశోధనల ఫలితంగా రెండు ప్రధాన ఆవిష్కరణలు (1) పేగు (గట్) మైక్రోబయోమ్ మార్పిడి (Gut Microbiome Transplantation - FMT) మరియు విషరహితమైన వ్యాధిని నియంత్రించే ప్రోటోకాల్స్ ద్వారా ఆటిజం చిన్నారులలోనే కాకుండా పెద్దలలో కూడా పేగు సంబంధింత సమస్యలకు పరిష్కారం మరియు కీమోథెరపీతో తర్వాత క్యాన్సర్ పేషెంట్లలో కూడా (2) తల్లుల గర్భదారణ సమయాలలో మరియు పర్యావరణ మార్పుల ద్వారా జననానికి ముందు ఆటిజం మరియు ఇతర బాహ్యాజన్య పరంగా ప్రభావితమైన రుగ్మతలను నివారించడానికి ఒక ముందస్తు సాధనంగా చూడడం పై దృష్టి కేంద్రీకరించడం జరిగింది. తద్ఫలితంగా ప్రస్థుతం డా. చంద్రశేఖర్ తొడుపునూరి ICMR (ఇండియన్ కౌన్సిల్ ఫర్ మెడికల్ రీసెర్చి) వారి అనుమతి పొందిన పేగు (గట్) మైక్రోబయోమ్ మార్పిడి (Gut Microbiome Transplantation - FMT) పరిశోధనలో మొట్టమొదటి స్టూల్ బ్యాంక్ ను ఏర్పాటు చేయడం ద్వారా ఆటిజం తో పాటూ పలు ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ ఆధారిత మల్టి ఓమిక్స్ పరీక్షలు మరియు మైక్రోబియం సైన్స్ కు నేతృత్వం వహించి నిర్వహిస్తున్నారు.

# నేపాల్ లోని మౌంట్ మనాస్లు పర్వతంను విజయవంతంగా అదిరోహించిన ఎన్ఆర్ఐ బృందం



లండన్‌కు చెందిన డాక్టర్ నిమ్మగడ్డ శేషగిరి ప్రపంచంలో ఎనిమిదో ఎత్తైన పర్వతం మౌంట్ మనాస్లు సర్క్యూట్ ట్రెక్ ను విజయవంతంగా పూర్తి చేశారు. తద్వారా తన ఆశయసాధనలో మరో మైలురాయిని చేరుకున్నారు. శేషగిరి సారథ్యం లో పలు దేశాల నుంచి వచ్చిన 10 మంది వైద్యులు, ఇంజినీర్ల బృందం ఇటీవల దాదాపు 177 కి.మీ.ల మనాస్లు సర్క్యూట్ ట్రెక్‌ను విజయవంతంగా పూర్తి చేసింది. మనాస్లు మనసు అనే సంస్కృత పదం నుంచి ఉ ద్భవించిందన్న శేషగిరి, నేపాల్ మధ్య నుంచి మొదలైన ట్రెక్కింగ్ 14 రోజుల పాటు మంచు పర్వత సానువుల్లో అత్యంత ప్రతికూల వాతావరణ పరిస్థితుల్లో ఓ సవాల్‌గా కొనసాగిందని వివరించారు. డా. గోపీనాథ్ (ఇంగ్లాండ్), డా.అనిల్ ( ఇంగ్లాండ్). గిరీష్ (అమెరికా) డా.అనిత రాణి( అమెరికా), డా. మోహన్ (అమెరికా), డా.సురేష్ (అమెరికా), డా.శ్రీనివాస్ (అమెరికా), సందీప్ (జర్మనీ), డా. రమేష్ (అమెరికా) తో కూడిన బృందం విజయవంతంగా ముగించుకున్న అద్భుతమైన ట్రెక్కింగ్ జర్నీలో అనుభవాలు, అద్భుతమైన జ్ఞాపకాలు అన్నారు.

# ఎపిలో ఎన్ఆర్ఐలు పెట్టుబడులు పెట్టండి- APTS చైర్మన్ మోహన్ కృష్ణ మన్నవ

అమెరికాలోని న్యూజెర్సీలో జరిగిన మీట్ విత్ మన్నవ మోహన కృష్ణ కార్యక్రమంలో ఆంధ్రప్రదేశ్ టెక్నాలజీ సర్వీసెస్ చైర్మన్ మన్నవ మోహన కృష్ణ ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా మోహన కృష్ణ మాట్లాడుతూ ఆంధ్రప్రదేశ్ అభివృద్ధి పునరుద్ధరణ దిశగా చంద్రబాబు చూపిస్తున్న నాయకత్వం దేశవ్యాప్తంగా ఆదర్శంగా నిలుస్తోందన్నారు. రాష్ట్రానికి సాంకేతికత, పారిశ్రామిక, ఇన్నోవేషన్ కేంద్రంగా మార్చేందుకు ప్రభుత్వం తీసుకుంటున్న చర్యలను ఆయన ప్రశంసించారు. కూటమి ప్రభుత్వం దూరదృష్టితో ఏపీ కొత్త దిశగా పయనిస్తోందన్నారు. గూగుల్‌తో ఒప్పందం, క్వాంటం వ్యాలీ ప్రాజెక్ట్‌లు రాష్ట్రాన్ని ప్రపంచ సాంకేతిక కేంద్రంగా నిలబెడతాయని పేర్కొన్నారు. ఎన్ఆర్ఐలు రాష్ట్ర అభివృద్ధిలో భాగస్వాములు కావాలని పిలుపునిచ్చారు. ఏపీ అభివృద్ధిలో ప్రవాసాంధ్రుల పాత్ర ఎంతో కీలకమన్నారు. పెట్టుబడులు పెట్టి రాష్ట్ర పునర్నిర్మాణంలో భాగస్వాములు కావాలని కోరారు. అనంతరం ఎన్ఆర్ఐలు మన్నవ మోహన కృష్ణని సత్కరించారు. ఈ కార్యక్రమంలో ప్రవాసాంధ్రులు, వ్యాపారవేత్తలు, అమెరికా టీడీపీ నాయకులు, స్థానిక తెలుగు సంఘాల ప్రతినిధులు పాల్గొన్నారు.



# పెద్ది ఫస్ట్ సింగిల్.. చికిరి చికిరికి విశేష స్పందన



రామ్‌చరణ్ హీరోగా నటిస్తున్న మోస్ట్ అవైటెడ్ రస్టిక్ యాక్షన్ డ్రామా పెద్ది. జాన్వీకపూర్ కథానాయిక. బుచ్చిబాబు సానా దర్శకుడు. సతీష్ కిలారు నిర్మాత. ప్రచారంలో భాగంగా ఈ సినిమాలోని చికిరి చికిరి సాంగ్‌ని మేకర్స్ విడుదల అయి మంచి స్పందన వచ్చింది, బాలాజీ రాసిన ఈ పాటను ఏ.ఆర్.రెహమాన్ స్వరపరచగా, మోహిత్ చౌహాన్ ఆలపించారు. జానీ మాస్టర్ కొరియోగ్రఫీ అందించారు. ఇక ఈ పాట చిత్రీకరణ విషయానికొస్తే, పర్వత ప్రాంతంలో నివసించే పెద్ది.. ఓ రోజు గ్రామంలో తన చికిరి(జాన్వీకపూర్)ని చూశాడు. ఆమె అందం, అమాయకత్వం అతడ్ని మంత్రముగ్ధుడిని చేశాయి. ఆమెను చూసిన తన్మయంలో పెద్ది ఈ పాట పాడతాడని మేకర్స్ తెలిపారు. ఆ చంద్రుడ్లో ముక్క.. జారిందే నీలెక్క, నా ఒళ్లంతా ఆడిందే తైతక్కా అంటూ సాగే ఈ పాటలో రామ్‌చరణ్ రాకింగ్ డాన్స్ మూమెంట్స్, ఆయన ఎక్స్‌ప్రెషన్స్, రిథమ్, హ్యాపీనెస్ హైలైట్‌గా నిలుస్తాయని, ఆయన హుక్ స్టెప్ ఇప్పటికే వైరల్‌గా మారిందని, సినిమాలో జాన్వీకపూర్ ఎంట్రీలో ఈ పాట వస్తుందని, ఆమె దీపాన్ని ఎత్తి తన లుక్‌ని రివీల్ చేసే సీన్ మ్యాజిక్‌లా ఉంటుందని మేకర్స్ పేర్కొన్నారు. శివరాజ్‌కపూర్, జగపతిబాబు, దివ్యేందు శర్మ కీలక పాత్రలు పోషిస్తున్నారు. వచ్చే ఏడాది మార్చి 27న సినిమా విడుదల కానున్నది.



# నాని యాక్షన్ ఎంటర్ టైనర్ గా "ది ప్యారడైజ్"

నాచురల్ స్టార్ నాని ఎప్పుడూ విభిన్నమైన కథలతో ప్రేక్షకుల ముందుకు వస్తుంటాడు. తాజా గా హిట్: ది థర్డ్ కేస్' తో మంచి విజయం అందుకున్నాడు, ఇప్పుడు తన కెరీర్ లోనే అత్యంత బారీగా తెరకెక్కుతున్న "ది ప్యారడైజ్" అనే యాక్షన్ ఎంటర్ టైనర్ పై నాని తన పూర్తి దృష్టిని పెట్టాడు. ఈ చిత్రాన్ని 'దసరా ' సినిమా దర్శకుడు శ్రీకాంత్ ఓదెల దర్శకత్వం వహిస్తుండగా, ఇప్పటికే విడుదలైన ఫస్ట్ గ్లింప్స్ సినిమా పై అంచనాలు మరింత పెంచింది. ఇక ఈ ప్రాజెక్టు పై అద్భుతమైన హైప్ నడుస్తున్న సమయంలో మోహన్ బాబు కూడా ఇందులో నటిస్తున్నట్టు మంచు లక్ష్మీ ఒక ఇంటర్వ్యూలో రివీల్ చేశారు. ది ప్యారడైజ్ ' చిత్రం లో మోహన్ బాబు కీలక పాత్ర పోషిస్తున్నట్టు తెలుస్తోంది. ఈ అప్ డేట్ రావడం తో అటు నాని అభిమానులు ఇటు మంచు అభిమానులు ఆసక్తిగా ఎదురు చూస్తున్నారు. ది ప్యారడైజ్ ను ప్రముఖ నిర్మాత సుధాకర్ చెరుకూరి అత్యంత బారీ బడ్జెట్ తో నిర్మిస్తున్నారు యాక్షన్, ఎమోషన్, విజువల్ గ్రాండ్ గా ఈ సినిమా రూపు దిద్దుకుంటుందని మేకర్స్ చెపుతున్నారు. ఇక రిలీజ్ విషయానికి వస్తే ఎనిమిది భాషల్లో గ్రాండ్ గా తెరకెక్కుతున్న ఈ మల్టీ లాంగ్వేజ్ ప్రాజెక్ట్ ను 2026 మార్చి 26న ప్రపంచ వ్యాప్తంగా విడుదల చేసేందుకు ప్లాన్ చేస్తున్నారు.

# రామ్ పోతినేని హీరోగా 'ఆంధ్ర కింగ్ తాలూకా' నుంచి ఆసక్తికర అప్‌డేట్

టాలీవుడ్ ఎనర్జిటిక్ స్టార్ రామ్ పోతినేని హీరోగా నటిస్తున్న తాజా చిత్రం 'ఆంధ్ర కింగ్ తాలూకా' నుంచి ఆసక్తికర అప్‌డేట్ వచ్చింది. సినిమా టీమ్ తాజాగా టైటిల్ ప్రోమోను విడుదల చేస్తూ సినిమాపై అంచనాలు మరింత పెంచింది. రామ్ ఎనర్జీ, స్టైల్, డైలాగ్ డెలివరీ ఈ ప్రోమోలో అదిరిపోయేలా ఉండడంతో అభిమానులు సోషల్ మీడియాలో సంబరాలు చేస్తున్నారు. ఇదే క్రమంలో చిత్రబృందం మరో సర్ప్రైజ్‌ను కూడా ఇచ్చింది. సినిమా నుంచి 'ఫస్ట్ డే ఫస్ట్ షో' సాంగ్ ప్రోమోను విడుదల చేస్తూ, పూర్తి పాటను రిలీజ్ చేయబోతున్నట్టు ప్రకటించింది. ఇప్పటికే రామ్ లుక్, బాడీ లాంగ్వేజ్, మాస్ ఎనర్జీ చూస్తే సినిమా పక్కా కమర్షియల్ ట్రీట్ అని చెప్పవచ్చు.ఆంధ్ర కింగ్ తాలూకా' చిత్రంలో భాగ్యశ్రీ బోర్సే హీరోయిన్‌గా నటిస్తుండగా, ఉపేంద్ర కీలక పాత్రలో కనిపించబోతున్నారు. ఈ కాంబినేషన్‌పై ఇప్పటికే ప్రేక్షకుల్లో మంచి కుతూహలం నెలకొంది. ఈ సినిమాను ప్రతిష్టాత్మక బ్యానర్ మైత్రీ మూవీ మేకర్స్ నిర్మిస్తుండగా, పి. మహేశ్ బాబు ("మిస్ శెట్టి మిస్టర్ పోలిశెట్టి" ఫేమ్) దర్శకత్వం వహిస్తున్నారు. భారీ బడ్జెట్‌తో, హైటెక్ యాక్షన్ సీక్వెన్స్‌లతో తెరకెక్కుతున్న ఈ మూవీని నవంబర్ 28న గ్రాండ్‌గా థియేటర్లలో రిలీజ్ చేయనున్నారు. టాక్ ప్రకారం, రామ్ ఈ సినిమాలో ఫుల్ మాస్ అవతారంలో కనిపించబోతున్నాడట. అందుకే అభిమానులు ఇప్పుడే "ఇది రామ్ కెరీర్‌లో మరో బ్లాక్‌బస్టర్ అవుతుందనే" నమ్మకంతో ఉన్నారు.





# WHY GACHIBOWLI?

ASBL LOFT

LUXURY 3BHKS
AT ₹1.84 Cr


Property Rates in Financial District, Gachibowli have increased by **54% in the last 5 years.**




Growing IT hub in Gachibowli fuels employment growth, driving demand for residential housing.

Gachibowli property rates show a significant rise recently, good for resale and rental opportunities






080 471 09111

https://asbl.in/loft TS RERA: P02400006761


WHAT MAKES ASBL LOFT
'BEST-IN-THE-SEGMENT'
ASBL
LOFT
Massive
55,000 sq. ft.
with World-Class Amenities
HIGHEST in the segment
CEILING HEIGHT
BIGGEST in the segment
LIVING ROOM
ROOM-SIZED
balcony
Scan for Website
080 471 09111
https://asbl.in/loft
TS RERA: P02400006761